వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శనివారం 05, జూలై 2025 | 16 పేజీలు



## మహబూబాబాద్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం



ఎదురెదురుగా ఢీకొన్న రెండు లారీలు

ముగ్గురు సజీవ దహనం, ఒకరి పరిస్థితి విషమం

3వ పేజీలో...

# నిరీక్షణకు తెర




దశాబ్ద కాలంగా తెల్ల కార్డుల కోసం ఎదురుచూపులు

సూర్యాపేట జిల్లాలో కార్డుల పంపిణీకి శ్రీకారం

ఈనెల 14న కార్డులు పంపిణీ చేయనున్న సీఎం రేవంత్‌రెడ్డి

ఏర్పాట్లు చేస్తున్న అధికారులు

దశాబ్ద కాలంగా తెల్ల రేషన్ కార్డులకై అర్హులంతా ఎదురుచూస్తున్నారు. పది సంవత్సరాల భారత రాష్ట్ర సమితి పాలనలో రేషన్ కార్డులు అందక నానా అవస్థలు పడ్డారు. ప్రభుత్వ పథకాలు పొందలేక నష్టపోయారు. అర్హత ఉండి కూడా రేషన్ కార్డు లేకపోవడంతో ప్రభుత్వ పథకాలు దరిచేరక చూస్తూ ఉండి పోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఏ పథకం పొందాలన్నా తెల్ల రేషన్ కార్డు తప్పనిసరి అయింది. ఈ నేపథ్యంలోనే కార్డుల కోసం కుప్పలు తెప్పలుగా దరఖాస్తులు చేసుకున్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులందరికీ తెల్ల రేషన్ కార్డులు అందజేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది.

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

2వ పేజీలో...

## వార్త కథనంపై కలెక్టర్ కన్ను



శుక్రవారం ప్రభాత వార్త దినపత్రికలో పతాక శీర్షిక ప్రచురితమైన “చేయి చేయి కలిపిన ఆదివాసులు “ కథనంపై జిల్లా కలెక్టర్ స్పందిం చారు. తన దృష్టికి వచ్చిన ఎలాంటి సమస్యనైనా క్షేత్రస్థాయిలో అక్కడ పర్యటించి,ఆ సమస్యకు పరిష్కారం చూపించడంలో ఎప్పుడు ముందుండే ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ పాలనతీరే ప్రత్యేకం.

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో (వెంకటాపురం) ప్రభాత వార్త

- భద్రత కారణాల దృష్ట్యా పోలీస్ అధికారులు అనుమతి నిరాకరించినట్లు వినికిడి
- రాచపల్లి మోడల్ గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన
- మొక్కజొన్న రైతులకు త్వరలో నష్ట పరిహారం చెక్కులు
- చెక్కులు అందజేస్తామన్న జిల్లా కలెక్టర్

కలెక్టర్ రాకతో సంతోషించిన రాచపల్లి గ్రామస్తులు



2 లో..

## కెయు పాలక మండలి సభ్యుల దిష్టిబొమ్మ దగ్ధం

### అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ వరకు కొనసాగిన శవయాత్ర.. దిష్టిబొమ్మ దగ్ధం

హనుమకొండ బ్యూరో. జూలై 4.ప్రభాత వార్త :

జూన్ 17న కాకతీయ యూనివర్సిటీ భూముల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం కొరకు ఆమోదించిన పాలక మండలి సభ్యుల నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని శుక్రవారం కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పాలక మండలి దిష్టి బొమ్మలు దగ్ధం చేశారు. హ్యూమనిటీస్ డిపార్ట్మెంట్ నుండి అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ వరకు యూనివర్సిటీ పాలకమండలి సభ్యుల శవయాత్రను చేపట్టిన అనంతరం దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది.

2వ పేజీలో...



# వార్త కథనంపై కలెక్టర్ కన్ను

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(వెంకటాపురం) ప్రభాత వార్త :**

శుక్రవారం ప్రభాత వార్త దినపత్రికలో పతాక శీర్షిక ప్రచురితమైన "చేయి చేయి కలిపిన ఆదివాసులు" కథనంపై జిల్లా కలెక్టర్ స్పందించారు.తన దృష్టికి వచ్చిన ఎలాంటి సమస్యనైనా క్షేత్రస్థాయిలో అక్కడ పర్యటించి,ఆ సమస్యకు పరిష్కారం చూపించడంలో ఎప్పుడు ముందుండే ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ పాలనతీరే ప్రత్యేకం.జిల్లాలో ఎక్కడ ఏ చిన్న సమస్య ఉన్న తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందిస్తారనే నమ్మకం ప్రజల్లో బలంగా ఉంది.చేయి చేయి కలిపిన ఆదివాసీలు తామే తలా కొంత పైకం వేసుకొని తాత్కాలిక బ్రిడ్జి నిర్మించుకున్నారనే వార్త సంచలనం సృష్టించింది. విషయం పూర్వపరాలలోకి వెళితే శుక్రవారం ప్రభాత వార్త దినపత్రికలో పతాక శీర్షికన ప్రచురితమైన "చేయి చేయి కలిపిన ఆదివాసులు" కథనం పాఠకులకి తెలిసిందే... వెంకటాపురం మండలంలోని ముత్తారం గ్రామ ఆదివాసీలు ఎన్నో ఏళ్లుగా రోడ్డు మార్గం గురించి, మార్గం మధ్యలో ఉన్న వాగు పైన బ్రిడ్జి నిర్మాణం కోసం ఎదురు చూసారు. గతంలో ఇక్కడ పనిచేసిన అధికారులు స్పందించక పోవడంతో వారే సొంతంగా తాత్కాలిక బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు.దీనితో స్పందించిన కలెక్టర్ శుక్రవారం వెంకటాపురం మండలంలోని ఒంటికట్ట వాగు పై నిర్మించిన తాత్కాలిక వంతెన సందర్శనకు ఆకస్మిక పర్యటనకు వచ్చినట్టు తెలుస్తుంది.భద్రతా పరమైన కారణాలతో ముత్తారం గ్రామం వెళ్ళడానికి కలెక్టర్ కు పోలీసులు అనుమతి నిరాకరించినట్టు వినికిడి.దీనితో జిల్లా కలెక్టర్ వెనుదిరిగారని సమాచారం.ఇందిరమ్మ లబ్ధిదారులతో మాట్లాడిన కలెక్టర్.. మోడల్ గ్రామపంచాయతీ అయిన రాచపల్లి, మల్లాపురం హ్యాబిటేషన్ లో నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు.గ్రామంలోని లబ్ధిదారులతో మాట్లాడి ఇంటి నిర్మాణం ఎప్పుడు ప్రారంభించారు,ఇప్పటి వరకు ఎంతవరకు పూర్తి చేశారు,ఏవైనా సాంకేతిక లేదా సామగ్రి సంబంధిత సమస్యలున్నాయా అని అడిగి తెలుసుకున్నారు.ఇసుక ఎక్కడి నుండి తీసుకుంటున్నారు,తదితర వివరాలు అడిగి నేరుగా తెలుసుకున్నారు.ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపట్టిన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వం ఉచితంగా ఇసుకను అందజేస్తోందని కలెక్టర్ ప్రజలకు తెలిపారు.మండలంలో ఇసుక అందుబాటులో ఉందని,లబ్ధిదారులు అక్కడినుండే తీసుకోవచ్చని స్పష్టం చేశారు.ఇంటి నిర్మాణం పనులను

**భద్రత కారణాల దృష్ట్యా పోలీస్ అధికారులు అనుమతి నిరాకరించినట్టు వినికిడి...**

**రాచపల్లి మోడల్ గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన...**

**కలెక్టర్ రాకతో సంతోషించిన రాచపల్లి గ్రామస్తులు...**

**మొక్కజొన్న రైతులకు త్వరలో నష్ట పరిహారం చెక్కులు.**

**చెక్కులు అందజేస్తామన్న జిల్లా కలెక్టర్.**

దశలవారీగా పూర్తి చేస్తూ సంబంధిత ఫోటోలు,వివరాలను వెబ్‌సైట్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.నిర్మాణంలో నాణ్యతకు ఎలాంటి రాజీ లేకుండా పని చేయాలని, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.వెంకటాపురం మండలం రెవెన్యూ కార్యాలయంలో రికార్డ్ రూమ్ పరిశీలన..వెంకటాపురం మండలం తహసిల్దార్ కార్యాలయంలో రికార్డ్ రూమ్ పరిశీలించి, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నూగూర్ రెవిన్యూ గ్రామంలో డ్రోన్ సర్వే పై ఏ డి సర్వే డిపార్ట్మెంట్, సర్వేయర్లు, ఏజెన్సీలు నిర్వహించిన సర్వే తీరును అధికారులు కలెక్టర్ కు వివరించారు. సర్వే మ్యాప్ లను కలెక్టర్ పరిశీలించారు. భూ భారతి రెవిన్యూ సదస్సుల దరఖాస్తుల గురించి కలెక్టర్ ఆరా తీశారు.దరఖాస్తుదారులకు రసీదులు అందించారా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. వచ్చిన అర్జీలను ఆయా కేటగిరీల వారీగా విభజిస్తూ ఆన్లైన్ లో వెను వెంటనే అప్లోడ్ చేయాలని ఆదేశించారు.అన్ని కంపెనీలకు సంబందించిన నష్టపరిహారం ఈనెల ఏడో తేదీ న చెక్కుల రూపంలో రైతులకు పంపిణీ చేస్తామని మొక్కజొన్న రైతులకు తెలిపారు.రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని అన్నారు.ప్రభుత్వం ప్రజలకు,రైతులకు అండగా ఉంటుందని అన్నారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఎలాంటి జాప్యం చేసిన సహించేది లేదన్నారు.భూ భారతి లో వచ్చిన అన్ని రకాల ఫిర్యాదులను పరిశీలించి పరిష్కరించాలని తహసీల్దార్ వేణుగోపాల్ ని ఆదేశించారు.రైతులకు ఎలాంటి అసౌకర్యం కలిగించిన, వారిని ఇబ్బందులకు గురి చేసిన ఎవర్ని ఉపేక్షించేది లేదన్నారు.





# నిరీక్షణకు తెర

## దశాబ్ద కాలంగా తెల్ల కార్డుల కోసం ఎదురుచూపులు

## సూర్యాపేట జిల్లాలో కార్డుల పంపిణీకి శ్రీకారం

## ఈనెల 14న కార్డులు పంపిణీ చేయనున్న సీఎం

## ఏర్పాట్లు చేస్తున్న అధికారులు

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**

దశాబ్ద కాలంగా తెల్ల రేషన్ కార్డులకై అర్హులంతా ఎదురుచూస్తున్నారు. పది సంవత్సరాల భారత రాష్ట్ర సమితి పాలనలో రేషన్ కార్డులు అందక నానా అవస్థలు పడ్డారు. ప్రభుత్వ పథకాలు పొందలేక నష్టపోయారు. అర్హత ఉండి కూడా రేషన్ కార్డు లేకపోవడంతో ప్రభుత్వ పథకాలు దరిచేరక చూస్తూ ఉండి పోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఏ పథకం పొందాలన్నా తెల్ల రేషన్ కార్డు తప్పనిసరి అయింది. ఈ నేపథ్యంలోనే కార్డుల కోసం కుప్పలు తెప్పలుగా దరఖాస్తులు చేసుకున్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులందరికీ తెల్ల రేషన్ కార్డులు అందజేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది. ప్రజా పాలన కార్యక్రమాన్ని చేపట్టి దరఖాస్తులను స్వీకరించింది. రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని రాష్ట్ర పౌర సరఫరాల, నీటి పారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఈనెల 14న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి మండలం లో జరిగే కార్యక్రమంలో తెల్ల రేషన్ కార్డులు పంపిణీ ప్రారంభించనున్నారు. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూర్యాపేట జిల్లాలో శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. మార్చి 30 న ఉగాది పర్వదినం రోజున హుజూర్నగర్ లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. నూతన రేషన్ కార్డులకు జిల్లాస్థాయిలో జరిగే ప్రజావాణిలో కూడా ఎంతోమంది దరఖాస్తులు చేసుకున్నారు. కార్డుల మంజూరు తో పాటు పిల్లల పేర్లను కార్డుల్లో చేర్చేందుకు కూడా దరఖాస్తులు చేసుకున్నారు. ప్రజా పాలనలో, మీసేవ కేంద్రాల్లో రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్న వారి వివరాలను విచారణ చేశారు. అర్హులను గుర్తించారు. రెవెన్యూ సిబ్బంది ఇతర స్థాయిలో పరిశీలన చేసి అర్హుల జాబితాలను సిద్ధం చేశారు. అర్హుల వివరాలను మండల స్థాయిలో తహసిల్దార్ లాగిన్ లో ఆమోదం కాగానే జిల్లా పౌరసరఫరాల అధికారి లాగిన్ కు చేరుతుంది. జిల్లా కలెక్టర్ల ఆమోదంతో కార్డులు మంజూరు చేసి ప్రభుత్వానికి నివేదికలు పంపారు. కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ కావడంతో ఇప్పటికీ దరఖాస్తులను మీసేవ కేంద్రాల్లో చేసుకుంటున్నారు. ఆ తర్వాత దరఖాస్తులను తాసిల్దార్ కార్యాలయాల్లో అందజేస్తున్నారు. 10 సంవత్సరాల నుండి కొత్తగా రేషన్ కార్డులు ఇవ్వకపోవడంతో కొత్తగా వివాహము చేసుకున్న వారు ప్రభుత్వ పథకాలకు దూరమయ్యారు. ఈ సంవత్సరం ఫిబ్రవరి నుండి రేషన్ కార్డులకు దరఖాస్తులు చేసుకుంటున్నారు. అంతకుముందు తల్లిదండ్రుల రేషన్ కార్డుల్లో పేర్లు ఉంటే వాటిని తొలగించుకొని కొత్తగా కార్డుల మంజూరుకు దరఖాస్తులు చేసుకుంటున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా పెద్ద మొత్తంలో అర్హులకు రేషన్ కార్డులు అందుతాయి. పేదలకు ఆహార భద్రత కల్పించడంలో భాగంగా కొత్త రేషన్ కార్డులను మంజూరు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వము తాజాగా రాష్ట్రవ్యాప్తంగా 4,76,852 దరఖాస్తులకు ఆమోదం తెలిపింది. దీంతో రాష్ట్రంలో11,30,001 మంది పేదలకు ప్రయోజనం కలగనుంది. రాష్ట్రంలో ఎంతోమందికి ప్రయోజనము కలగనున్న నేపథ్యంలో పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సొంత జిల్లా అయిన సూర్యాపేట జిల్లాలో ఈనెల 14న తెల్ల రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టనున్నారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభం రోజున వెయ్యి మంది వరకు రేషన్ కార్డులను పత్రాల రూపంలో అందజేయనున్నారు. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఆ తర్వాత అన్ని నియోజకవర్గాలలో మంత్రులు, ఎమ్మెల్యేల చేతుల మీదుగా రేషన్ కార్డులను అందజేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పేదలందరికీ లబ్ధి జరిగేలా కార్డులను అందజేయనున్నారు. సన్న బియ్యం పంపిణీ ప్రారంభం కావడంతో రేషన్ కార్డులకు మరింత డిమాండ్ పెరిగింది. అర్హులైన ప్రతి ఒక్కరూ తెల్ల రేషన్ కార్డు కోసం ఎదురుచూస్తున్నారు. బయట షాపుల్లో అధిక ధరలు చెల్లించి సన్న బియ్యం కొనలేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో ప్రభుత్వమే సన్నబియ్యాన్ని చౌక ధరల దుకాణాల ద్వారా అందజేస్తుండడంతో రేషన్ కార్డులకు డిమాండ్ పెరిగింది. మంజూరైన రేషన్ కార్డు లలో కొత్త సభ్యుల పేర్లు జోడించడంతో లబ్ధి జరగనుంది. ప్రజల నుండి వచ్చిన ప్రకాస్తులను పౌరసరఫరాల శాఖ దశలవారీగా పరిశీలిస్తూ ఆమోదిస్తుంది. కలెక్టర్లు ఆ తర్వాత పౌరసరఫరాల శాఖ కమిషనర్ ఆమోదించిన దరఖాస్తులను డైనమిక్ కీ రిజిస్టర్ లో నమోదు చేశాక అందులోని సభ్యులు రేషన్ పథకంలో లబ్ధి పొందుతారు. ఈనెల 14న రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించిన అనంతరం రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మందికి ప్రయోజనం కలగనుంది. దశాబ్ద కాలం తర్వాత తెల్ల రేషన్ కార్డులు అర్హులకు అందజేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుంది. దీంతో లబ్ధిదారులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# కెయు పాలకమండలి సభ్యుల దిష్టిబొమ్మ దగ్ధం

## హ్యూమనీటిస్ డిపార్ట్మెంట్ నుండి అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ వరకు కొనసాగిన శవయాత్ర...

## అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ ముందు దిష్టిబొమ్మ దగ్ధం....

**హనుమకొండ బ్యూరో. జూలై 4.ప్రభాత వార్త :**

జూన్ 17న కాకతీయ యూనివర్సిటీ భూముల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం కొరకు ఆమోదించిన పాలక మండలి సభ్యుల నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని శుక్రవారం కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పాలక మండలి దిష్టి బొమ్మలు దగ్ధం చేశారు.హ్యూమనిటీస్ డిపార్ట్మెంట్ నుండి అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ వరకు యూనివర్సిటీ పాలకమండలి సభ్యుల శవయాత్రను చేపట్టిన అనంతరం దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ యూనివర్సిటీ పాలకమండలి సభ్యులు తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, గతంలో కబ్జాలకు గురైన భూములను తిరిగి స్వాధీన పరుచుకునే విషయంపై దృష్టి పెట్టని పాలకమండలి సభ్యులు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కి యూనివర్సిటీ భూములను అప్పనంగా అప్పచెప్పే విషయంలో ఎందుకు ఇంత ఆత్రుతగా వ్యవహరిస్తున్నారని వారన్నారు. వెంటనే పాలకమండలి తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని లేకుంటే రానున్న రోజులలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్, కోకన్వీనర్ మున్నా గణేష్, ఏఐఎఫ్డిఎస్ రాష్ట్ర కార్యదర్శి గడ్డం నాగార్జున, గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మంద శ్రీకాంత్, స్టాలిన్, ఉపాధ్యక్షులు కళ్యాణ్, పిడియస్యు ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి మర్రి మహేష్, ఎస్ఎస్ యు జిల్లా అధ్యక్షులు సాయికుమార్, బిఆర్ఎస్వి యూనివర్సిటీ ప్రెసిడెంట్ బైరపాక ప్రశాంత్, బిఎస్ఎఫ్ యూనివర్సిటీ ప్రెసిడెంట్ కమ్మరపల్లి శివ, ఏఐడీఎస్ఓ జిల్లా ఉపాధ్యక్షులు మధు, డి ఎస్ యు యూనివర్సిటీ కన్వీనర్ అన్నమయ్య, ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ అధ్యక్ష కార్యదర్శులు సాయి, జశ్వంత్ విద్యార్థి సంఘ నాయకులు రాజు, నరేష్ సురేష్ శివ లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల కోసమే కొత్త డ్రామా

*నల్లబెల్లి, జూలై 4, ప్రభాతవార్త*

స్థానిక సంస్థల ఎన్నికల కోసమే కాంగ్రెస్ నాయకులు కొత్త డ్రామా ఆడుతున్నారని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు డా.బానోతు సారంగపాని అన్నారు. శుక్రవారం నల్లబెల్లిబ ఈఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సారంగపాని మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కృషితో గత ప్రభుత్వ హయాంలో 14బీటీ రోడ్లు మంజూరైన పనులు వెంటనే ప్రారంభించి ఆయా కాంట్రాక్టర్లను పిలిచి ఆ పనులు పూర్తి అయ్యే విధంగా చూడవలసిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యేదని తెలిపారు. అదేవిధ:గా కొండా లక్ష్మణ బాపూజీ హార్టికల్చర్ రిసెర్చ్ సెంటర్ పనులను ప్రారంభించి మండల ప్రజలకు అందుబాటులోకి రిసెర్చ్ సెంటర్ సేవలను తీసుకురావాల్సి న బాధ్యత స్థానిక ఎమ్మెల్యేదని గుర్తు చేశారు. ప్రతి గ్రామంలో మహిళా సంఘాలకు భవనాలు మంజూరు చేసిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తీసుకొచ్చిన మహిళా భవనాలకు పనులను వెంటనే శంకుస్థాపనలు చేయాలని టిబిఆర్ఎస్ మండల పార్టీ తరుపున డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో గిరిజన పోడు రైతులకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు ఇచ్చి ఏడు కోట్ల 20లక్షల రూపాయలు వారి కరెంటు శాంక్షన్ తీసుకొచ్చిన నిధులను వెంటనే సద్వినియోగం చేసుకొని గిరిజన రైతులకు కరెంటు సదుపాయం కల్పించవలసిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యేదని గుర్తు చేశారు. నల్లబెల్లి మండల హెడ్‌క్వార్టర్‌కు డివైడర్‌తో పాటు సెంట్రల్ లైటింగ్ పనులకు మంజూరు తీసుకొచ్చిన తర్వాత ఇప్పటి వరకు ఆ పనులను ప్రారంభించకపోవడం దురదృష్టకరమని తెలియజేశారు. ఈ సమావేశంలో ఫ్యాక్స్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్, మాజీ ఎంపిపి కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, క్లస్టర్ ఇంచార్జిలు ఇంగ్లీ శివాజీ, మామిళ్ల మోహన్‌రెడ్డి, నాన్నబోయిన రాజారాంయాదవ్, ఊరటి అమరేందర్, పాండవుల రాంబాబు, బూస సదయ్య,, నాగెల్లి శ్రీనివాస్, గండు శ్రీధర్, పొడేటి ప్రకాష్, వెనకతల్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో ముందుకు సాగాలి

*నల్లబెల్లి, జూలై 4, ప్రభాతవార్త*



వెట్టి బానిసత్వానికి అణిచివేతకు ఎదురు తిరిగిన దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో ముందుకు సాగాలని బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి అన్నారు. శుక్రవారం దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో భూస్వామ్య విధానం రద్దు కావడానికి దళితులకు గిరిజనులకు పేదలకు భూమిని పంచే విధంగా ప్రభుత్వాలు నిర్ణయం తీసుకోవడానికి ఈ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటమే దారి చూపిందన్నారు. ఈ పోరాటంలో దొడ్డి కొమురయ్యది ఒక ప్రధాన పాత్రన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దబోయిన రాజన్న, బాషబోయిన సమ్మయ్య, బూస సదయ్య, ఎండి. షబ్బీర్, జక్కుల రవి, సముద్రాల లింగయ్య, మామిండ్ల మోహన్‌రెడ్డి, కోల లింగయ్య, బండి శ్రీను, పండుగ బాబు, తాడెం మోహన్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## మూడనమ్మకాలను నమ్మి మోసపోవద్దు

*దుగ్గొండి, జూలై 4, ప్రభాతవార్త*



గ్రామీణ ప్రాంత ప్రజలు మూడనమ్మ కాలను నమ్మి మోసపోవద్దని స్థానిక ఎస్ఐ రావుల రణదీర్ అన్నారు. మండలంలోని గిర్నిబావి మహాత్మ జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలలో శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు దుగ్గొండి పోలీసుల ఆధ్వర్యంలో జాగృతి పోలీసుల కళాబృందం, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్‌కు బానిస కావద్దన్నారు. 100 డయల్‌పై అవగాహన కల్పించారు. మద్యం తాగి ద్విచక్ర వాహనాలు నడుపవద్దన్నారు. రోడ్డు ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. గుట్కా మత్తు పదార్థాల భారిన పడి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. గంజాయి అమ్మిన సేవించిన 8712584473 శరవాణికి సమాచారం ఇవ్వాలన్నారు. చిన్నపిల్లలకు బాల్యవివాహాలు చేస్తే అనారోగ్యాల భారిన పడుతారన్నారు. మూడనమ్మకాలపై, మ్యాజిక్‌లపై అవగాహన కల్పించారు. వృద్దాప్యంలో ఉన్న తల్లిదండ్రులను బాగా చూసుకోవాలన్నారు. సైబర్ క్రైమ్ నాటిక ద్వారా ప్రదర్శన చేశారు. 1930 సైబర్ హెల్ప్‌లైన్ నెంబర్ గురించి వివరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఒడెల మల్లయ్య, వైస్ ప్రిన్సిపాల్ చల్ల సతీష్, ఏఎస్ఐ నాగమణి, పోలీసులు విలియం, వెంకటేశ్వర్లు, రత్నయ్య, శ్రీనివాస్, విక్రమ్‌రాజ్, నారాయణ, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధిని ఓర్వలేకన బిఆర్ఎస్ విమర్శలు

*నెక్కొండ, జూలై 4, ప్రభాతవార్త*



కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓర్చుకోలేకనే బిఆర్ఎస్ నాయకులు విమర్శలు చేస్తున్నారని పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నెక్కొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేవలం శాసన సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని జీవోలు తెచ్చుకొని పబ్బం గడిపిన నాయకుడు పెద్ది సుదర్శన్‌రెడ్డి 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు చేయలేని అభివృద్ధి సంవత్సరంన్నరలోనే నర్సంపేట శాసన సభ్యులు చేస్తున్న అభివృద్ధిని చూసి సంక్షేమ పథకాల అమలు రేషన్ కార్డులు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రైతులకు బోనస్ రైతు భరోసా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు లాంటి ఎన్నో కార్యక్రమాలను చూసి ఓర్వలేని గుణం ఎందుకు అని ప్రశ్నించారు. ప్రజలు మాకిచ్చిన కాలంలో ఇంక మూడు సంవత్సరాలు మిగిలి ఉంది తప్పకుండా గొప్ప అభివృద్ధి చేస్తామని గత 40 సంవత్సరాలుగా ప్రజలకు అందుబాటులో ఉంటూ నర్సంపేట అహర్నిషలు కృషి చేస్తున్న నాయకుడు దొంతి మాధవరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మార్కెట్ కమిటీ రావుల హరీష్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయికృష్ణ, కొల్లి వెంకటసుబ్బారెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి, బొమ్మెరబోయిన రమేష్, నెక్కొండ సోషల్‌మీడియా కోఆర్డినేటర్ రావుల తిరుపతిరెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షులు మాదాటి శ్రీనివాస్, ఆవుల శ్రీనివాస్, బత్తుల సుబ్బారెడ్డి, ఈదునూరి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా అందేవిధంగా చేస్తాం

*దుగ్గొండి, జూలై 4, ప్రభాతవార్త*



రైతులకు యూరియా అందేవిధంగా చేస్తామని నర్సంపేట ఏడిఏ దామోదర్‌రెడ్డి అన్నారు. మండలంలోని మందపల్లి సొసైటిని శుక్రవారం ఆకస్మింగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు అధైర్య పడకుండా ఉండాలని ఇబ్బంది పెట్టకుండా యూరియా బస్తాలను ఇవ్వాలన్నారు. ఆధార్‌కార్డు పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్‌లతో ఇచ్చి యూరియా బస్తాలను తీసుకెళ్లాలన్నారు. రైతులకు యూరియా బస్తాలు కొతర లేకుండా అందేవిధంగా చేస్తామన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో వైజయంతి సిబ్బంది రంగు వెంకటేశ్వర్లు, రాజు తదితరులు పాల్గొన్నారు.





## మహబూబాబాద్ జిల్లాలో ఘోర రోడ్డుప్రమాదం

**-ఎదురెదురుగా ఢీకొన్న రెండు లారీలు**

**-ముగ్గురు సజీవ దహనం, ఒకరి పరిస్థితి విషమం**

*మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:*



రెండు లారీలు ఎదురెదురుగా ఢీకొనగా ముగ్గురు సజీవ దహనం అయిన విషాదకర సంఘటన శుక్రవారం ఉదయం మహబూబాబాద్ జిల్లాలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే జిల్లాలోని మరిపెడ మండలం ఎల్లంపేట స్టేజి సమీపంలో జాతీయ రహదారి 563పై తెల్లవారుజామున ఎదురెదురుగా వస్తున్న గ్రానైట్ లారీ, కోళ్లదాన బస్తాలతో వస్తున్న లారీలు ఢీకొనడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో రెండు లారీల క్యాబిన్‌లలో ఇరుకున్న ఇద్దరు డ్రైవర్లు, ఒక క్లీనర్ అక్కడికక్కడే సజీవ దాహనం అయ్యారు. మరో వ్యక్తికి తీవ్ర గాయాలు కాగా ఆసుపత్రికి తరలించారు. స్థానికులు అగ్నిమాపక శాఖకు సమాచారం ఇవ్వడంతో సిబ్బంది వచ్చి మంటలు ఆర్పారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాద సంఘటను పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఓటరు జాబితాపై బిఎల్‌వోలకు అవగాహన తరగతులు

*ఖానాపురం, జూలై 4, ప్రభాతవార్త*



రాష్ట్రంలో రాబోయే స్థానిక ఎన్నికల నేపథ్యంలో ఖానాపురం హైస్కూల్లో మండల పరిధిలో గల బూత్ లెవల్ అధికారులకు ఓటరు జాబితాపై తహసీల్దార్ ఎన్.రమేష్ ఆధ్వర్యంలో బిఎల్‌వోలకు శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క బిఎల్‌వో డోర్ టూ డోర్ సర్వే చేసి ఈ నెల 1వ తేది వరకు 18 సంవత్సరాల పైబడి యున్న యువతి యువకులకు ఓటరుగా నమోదు చేయాలని అలాగే ఓటరు యొక్క ఇంటి పేరు గాని పేరులో గాని లేదా స్త్రీకి బదులు పురుషులుగా పురుషులకు బదులు స్త్రీ తప్పుగా నమోదు జరిగి ఉంటేఉ తప్పు ఒప్పులను సవరణ చేయాలని సూచించారు. డిప్యూటీ తహసీల్దార్ ఎస్‌రాజా, రేణుక, ఎంపిఎస్‌వో జి.సుగుణ, ఎమ్మార్ఐ గాయత్రి, జూనియర్ అసిస్టెంట్ సుధాకర్, రికార్డు అసిస్టెంట్ ఐలేష్, రవి, స్వామి, మండల పరిధిలోని బిఎల్‌వోలు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం పంపిణి

*నల్లబెల్లి, జూలై 4, ప్రభాతవార్త*



ఇటీవల మరణించిన కోదూరి బన్నీ కుటుంబానికి ఎబిఎస్ఎఫ్ దళిత విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యాన్ని అందించారు. అనంతరం ఎబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్, తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య మాట్లాడుతూ ఇటీవల కాలంలో రంగాపురం జిల్లా పరిషత్ పాఠశాలలో పదో తరగతి పరీక్షల్లో 500పై మార్కులు సాధించిన ఇటీవల మరణించిన కోదూరి బన్నీ కుటుంబానికి 50 కేజీల బియ్యం పంపిణి చేశారు.




# సింగరేణి ఆధ్వర్యంలో వన మహోత్సవం

*భూపాలపల్లి, జూలై 04, ప్రభాతవార్త*

తెలంగాణ 76 వ 2025 వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా చేపట్టిన కార్యక్రమాన్ని సుభాష్ కాలనీ రామాలయం గుడి పరిసరాలలో పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిధి గా విచ్చేసి మొక్కను నాటి నీరు పోయడం జరిగింది. జియం మాట్లాడుతూ భూపాలపల్లి ఏరియా లో చాలా భూభాగం లో పచ్చదనం కనబడేలా వృక్షసంపధను వృద్ధి చేసేందుకు కొన్ని లక్షల మొక్కలు నాటమని చెప్పడం జరిగింధి. హరితహారం లో చాలా కార్యక్రమాలు నిర్వహించమన్నారు. మానవ జాతిని మనుగడకు మొక్క లను పెంపొందించుకోవలసిన భాద్యత మనందరిదని




పేర్కొన్నారు. మొక్కలు పచ్చదనాన్ని పెంచేందుకు ప్రతిఒక్కరు చేయూతనివ్వాలని, కేవలం మొక్కలు నాటడమే కాకుండా నాటిన ప్రతిమొక్కను కాపాడుకోవలసిన భాద్యత కూడా మనదే అని వారు చెప్పడం జరిగింధి. ప్రజలంధరూ అధికసంఖ్యలో మొక్కలు నాటి వాటిని కన్నా బిడ్డలవలె చూసుకోవడం మన బాద్యత అని జి యం గారు కోరడం జరిగింధి.

మరియు నిడనిచ్చే చెట్లతో పాటు పండ్లనిచ్చే చెట్లను అధిక సంఖ్యలో పెంచడంవలన అడవులను వదిలి జనవాసాలలోకి వస్తున్న కోతుల బెడద కూడా కొంతవరకు తగ్గుమొఖం పట్టవచ్చునని జి యం తెలిపారు . ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం ఎస్ కవీంద్ర, మాటూరి రవీందర్ వన్ గ్రూప్ ఏజెంట్, ఏజీఎం ఎస్ జోతి, ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ పోషమల్లు ఏజీఎం సివిల్ రవి కుమార్, ఫైనాన్స్ మేనేజర్ సురేఖ, ఐటీ మేనేజర్ రజిని, ఏరియా సర్వే అధికారి, సైలెంద్ర కుమార్, మురళీమోహన్ ఏరియా సెక్యూరిటీ అధికారి, మరియు ఇతర అధికారులు కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెతో సింగరేణికి నష్టం

*భూపాలపల్లి, జూలై 04, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో 15 డిమాండ్లపై యూనియన్ జాయింట్ యాక్షన్ కమిటీ ఇచ్చిన సమ్మె నోటీస్ పై ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి అన్ని డిపార్ట్మెంట్లు, గనుల ఉన్నతాధికారులతో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ యూనియన్ జేఏసీ యొక్క డిమాండ్లను పరిశీలించగా ఏదీ కూడా సింగరేణి పరిధిలో లేదని తెలిపారు. సమ్మె వల్ల సంస్థ ఉత్పత్తికి ఆటంకం కలుగుతుందని, తద్వారా లాభాలు కూడా తగ్గుతాయని అన్నారు. మన సంస్థ పరిధిలో లేనటువంటి వాటికోసం సమ్మెలో పాల్గొనవద్దని తెలిపారు. సమ్మె ల వలన ఉద్యోగులు జీతాలు కోల్పోయే ఆర్థికంగా నష్టపోతారని అన్నారు. ఇదే విషయాన్ని ఉద్యోగులకు తెలపాలని, వారికి అవగాహన కల్పించి వారంతా డ్యూటీకి వచ్చే విధంగా ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ఉత్పత్తి మరియు రవాణాకు ఎలాంటి ఆటంకం లేకుండా చూసుకోవాలని కోరారు. మాటూరి రవీందర్ వన్ గ్రూప్ ఏజెంట్, ఏజీఎం ఎం.ఎర్రన్న ఎస్ జోతి ఏటీఎం, రవి కుమార్ ఏజీఎం సివిల్, పోషమల్లు ఎన్విరాన్మెంట్ ఆఫీసర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ప్రసాద్, డీజీఎం ఫైనాన్స్ సురేఖ, పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, ఐటీ మేనేజర్ రజిని, ఏరియా సర్వే అధికారి, సైలెంద్ర కుమార్, మురళీమోహన్ ఏరియా సెక్యూరిటీ అధికారి, మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రిన్సిపల్ నాగలక్ష్మికి పీహెచ్ డీ పట్టా

*కాటారం, జూలై 4, ప్రభాతవార్త*



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, హైదరాబాద్ గణిత విభాగ పరిశోధకురాలు నకీర్త నాగలక్ష్మి ‌ ౖ“ఎ స్టడీ ఆఫ్ సర్టెన్ క్లాస్ ఆఫ్ యూనివలెంట్ హార్మోనిక్ ఫంక్షన్స్ అండ్ రిలేటెడ్ సబ్‌క్లాసెస్“ అనే అంశం పైన విశ్రాంత ఆచార్యులు వి. శ్రీనివాస్ ఆధ్వర్యంలో పరిశోధన చేసి సమర్పించిన సిద్ధాంత గ్రంథానికిగాను పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య బి. శ్రీనివాస్ డాక్టరేట్ ప్రకటించినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ గణిత శాస్త్ర ఆచార్యులు అభినందనలు తెలిపారు. ప్రస్తుతం నాగలక్ష్మి ౖ టీజి టిడబ్ల్యూయుఆర్ జె సి (గర్ల్స్) కాటారం, జయశంకర్ భూపాలపల్లి జిల్లా లో ప్రిన్సిపల్ ( ఎఫ్ ఎ సి ) గా విధులు నిర్వర్తిస్తున్నట్లు తెలిపారు. ప్రిన్సిపల్ కి డాక్టరేట్ వచ్చినందుకు గాను ఆర్ సిఓ జయశంకర్ భూపాలపల్లి జిల్లా టి. హరిసింగ్, సహ అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## ఘనంగా బైక్ మెకానిక్స్ డే వేడుకలు

*కాటారం, జూలై 4, ప్రభాతవార్త*



కాటారం మండల కేంద్రంలోని గారేపల్లి లో మెకానిక్స్ డే వేడుకల ను పురస్కరించుకొని కాటారం మండల కమిటీ సంబంధించిన బైక్ మెకానిక్ లు మెకానిక్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సృష్టికర్త గాట్లేబ్ డైమ్లర్ జయంతిని పురస్కరించుకొని మెకానిక్స్ డే వేడుకలను నిర్వహించుకున్నట్లు తెలిపారు. గౌరవ అధ్యక్షులు జ్యోతిరావు గౌరవ అధ్యక్షులు జ్యోతిరాజు,



## దొడ్డి కొమురయ్యకు ఘనంగా నివాళులు

*భూపాలపల్లి, జూలై 04, ప్రభాతవార్త*



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల పక్షాన పోరాడిన తొలి అమరుడు కామ్రేడ్ దొడ్డి కొమురయ్య వర్ధంతిని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు . అదేవిధంగా సంఘం జయశంకర్ భూపాలపల్లి అర్బన్ అధ్యక్షుడు కోరే కుమార్ కురుమ, జిల్లా కన్వీనర్ కోరే సుధాకర్ కురుమ, కెంచ లక్ష్మణ్ , దొడ్డి వెంకటేశ్వర్లు, నీల రమేష్ మరియు జిల్లా అధికారులు ఉద్యోగులు బీసీ నాయకులు పాల్గొని కొమురయ్య గారికి పూలతో నివాళులర్పించారు.

## సమ్మెను జయప్రదం చేయండి

*భూపాలపల్లి, జూలై 04, ప్రభాతవార్త*

దేశవ్యాప్తంగా ఈనెల 9న చేపట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని రైతు స్వరాజ్య వేదిక జిల్లా కన్వీనర్ కర్ణాటకపు సమ్మయ్య కోరారు. బిజెపి, కేంద్ర ప్రభుత్వం, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించకుండా, అమెరికా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి తలొగ్గి మన దేశ రైతులకు తీరని అన్యాయం చేస్తుంది. దీని ద్వారా మన దేశంలో అమెరికా పండించిన పంటలను, నూనె గింజలు, పప్పు దినుసులు, మొక్క జొన్న గోదుమ, చేపలు తదితర పంటలను స్వేచ్ఛా ఒప్పందం ద్వారా ఎలాంటి సుంకాలు లేకుండా అమ్ముకునే వెసులుబాటు కల్పించాలని అమెరికా మన దేశంపై ఒత్తిడి తెస్తుంది. దీని వలన మన దేశ రైతులు పండించిన పంటలకు ధరలు పడిపోయి రైతులు దివాళా తీసే ప్రమాదం ఉంది. కాబట్టి తత్ఫలితంగా రైతులు ఆత్మహత్యలు చేసుకునే ప్రమాదం ఉంది. అదేవిధంగా, 44 కార్మిక చట్టాలను, 4 కోడ్ లుగా మార్చి కార్మిక హక్కులను కాలరాసి కార్మిక వర్గానికి తీరని అన్యాయం చేస్తుంది. చికాగో కార్మికుల రక్తాన్ని చిందించి, 8గంటల పని విధానాన్ని కాలరాసి పని గంటలను పెంచేలా 4 కోడ్ లుగా మార్చి, కార్మికుల హక్కుల ప్రయోజనాలను కార్పోరేట్ కంపెనీలకు ఫణంగా పెట్ట చూస్తుంది. కాబట్టి ఈ రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా, ఈ నెల 9నఅఖిల భారత సంయుక్త కిసాన్ మోర్చ ఆధ్వర్యంలో జరప తలపెట్టిన దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని, రైతులకు, రైతు సంఘాలకు, కార్మిక సంఘాలకు, రైతుస్వరాజ్యవేదిక పిలపునిస్తుంది. ఈ కార్యక్రమంలో, చల్లగురుగుల సంజీవ్, జిల్లా కమిటీ కో, కన్వీనర్. యాస నర్సయ్య సభ్యులు. పాల్గొన్నారు.



## సిపిఐ జిల్లా 5వ మహాసభలను జయప్రదం చేయండి

*గణపురం జూలై 4 ప్రభాత వార్త*




భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 5వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని గణపురం మండల కేంద్రంలో సిపిఐ నాయకులు వాల్ పోస్టర్లను(గోడ పత్రికలు) ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సోతుకు ప్రవీణ్ కుమార్, క్యాతరాజు సతీష్ లు మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతు 99 వసంతాలను పూర్తి చేసుకున్న భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా మహాసభలను ఈ నెల జులై 13 14వ తేదీన రేగొండ ఎస్ ఎల్ ఎన్ గార్డెన్ లో లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ జిల్లా మహాసభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాస్ రావు ముఖ్యఅతిథిలు గా హాజరవుతున్నారని తెలిపారు. మహాసభలో జిల్లా సమగ్ర అభివృద్ధికై చర్చించి భవిష్యత్ కార్యక్రమం రూపొందించుకోవడం జరుగుతుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపైన పెద్ద ఎత్తున చర్చ జరిపి తీర్మానాలు ప్రవేశపెట్టి ఆందోళన పోరాటాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. సిపిఐ 5వ జిల్లా మహాసభలను ప్రజలు, మేధావులు, కార్మికులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బెల్లం భాస్కర్, మండల సహాయ కార్యదర్శులు ఇంజన్ పెల్లి శంకర్, దొగ్గేలా సుధాకర్, గనగళ్ళ జోగేశ్వరరావు, నేరెళ్ల జోసెఫ్, ఎండి అజ్మద్, సంతోష్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు మాదారం ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ఎంపిక

*మహాముత్తారం, జులై 4, ప్రభాతవార్త*



మహాముత్తారం మండలంలోని మాదారం గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థులు టీ.సుదీప్, ఏ. విద్యాసాగర్ రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఇటీవల జిల్లా కేంద్రంలో అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 12 ఇయర్స్ విభాగంలో టీ. సుదీప్ లాంగ్ జంప్ మరియు జావిలిన్ త్రో లో స్వర్ణ పథకం సాధించాడు. ఏ. విద్యాసాగర్ 60 మీ రన్నింగ్ లో స్వర్ణ పథకం మరియు లాంగ్ జంప్ లో రజక పథకం సాధించినందుకు గాను వీరికి రాష్ట్రస్థాయి పోటీలు 6న ఆదివారం జరుగునటువంటి రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీల్లో జేఎన్ఎస్ స్టేడియం హనుమకొండలో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపి కావడం జరిగింది అని హెచ్ఎం స్వరూప, పీడీ జితేందర్ నాయక్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం అంజయ్య, దివ్యశ్రీ ,ఖిశ్రీశైలం, పూర్ణచంద్రశేఖర్ఖి ,ఏ .రాజు ,ఖివిశ్వనాథం, హెచ్ రాజు, ఏఎన్ ఎం రాధిక, ఉపాధ్యాయులు అందరూ అభినందించారు.

# అన్ని ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపట్టాలి

*ప్రభాతవార్త సుబేదారి:*

అన్ని ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపట్టాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వరంగల్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యుడు పోశాల కుమార్ స్వామి ఉద్యోగ విరమణ తిమ్మాపూర్ లోని గౌట్ ఏడెడ్ నూతన విద్యా నిలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పోశాల కుమారస్వామి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు చావ రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఈ విద్యా సంవత్సరం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల నమోదు పెరిగిందని దీనికి గల కారణం ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టడమే అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బడిబాట ప్రచార



జాతలో తల్లిదండ్రులందరూ ఈ అభిప్రాయాన్ని వెలిబుచ్చారన్నారు. ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను ఈ నెలాఖరు వరకు బడిబాటలో పెరిగిన విద్యార్థుల సంఖ్య కనుగుణంగా చేయాలన్నారు. గత మూడేళ్లుగా ఈ కుబేర్ లో పెండింగ్లో ఉన్నటువంటి బిల్లులను వెంటనే విడుదల చేయాలి అన్నారు. ఖాళీగా ఉన్న ప్రధానోపాధ్యాయుల పోస్టులతో పాటు స్కూల్ అసిస్టెంట్ పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని, ఉపాధ్యాయుల బదిలీల షెడ్యూల్ విడుదల చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు తాటికాయల కుమార్ ప్రధాన కార్యదర్శి సుజన్ ప్రసాదరావు ఆడిట్ కమిటీ సభ్యులు దుప్పటి కిరణ్ కుమార్ వరంగల్ ఆడిట్ కమిటీ కన్వీనర్ గుండు కర్ణాకర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడాలి

*జూలై 4, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:ఈ నెల 9న దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు నిర్వహించతలపెట్టిన సమ్మెకు వామపక్ష పార్టీల నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. శుక్రవారం హనుమకొండ బాలసముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సీపీఐ, సీపీఎం, న్యూడెమొక్రసీ, ఆర్ఎస్పీ పార్టీల జిల్లా నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కార్మిక చట్టాలను మార్చి ఎనిమిది గంటల పని విధానాన్ని ఎత్తివేసి, కార్మికుల సమ్మె హక్కును కాలరాసే విధానాలను వ్యతిరేకించాలన్నారు.నేడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరించే నయా ఉదారవాద విధానాలను ప్రతిఘటిస్తూ అప్రజాస్వామికంగా తెచ్చిన 4 లేబర్ కోడ్ల రద్దుకై 2025 జూలై 9న కార్మికవర్గం మరో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సిద్ధమైందని, ఈ సమ్మెను విజయవంతం చేయాలని కోరారు.ఈ




విలేఖరుల సమావేశంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, సీపీఎం జిల్లా నాయకులు బొట్ల చక్రపాణి, ఎం. చుక్కయ్య, గొడుగు వెంకట్, న్యూడెమొక్రసీ నాయకులు రాచర్ల బాలరాజు, నున్నా అప్పారావు, ఆర్ఎస్పీ జిల్లా కార్యదర్శి కౌడగాని శివాజీ, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రె లక్ష్మణ్, మునగాల బిక్షపతి, కొట్టెపాక రవి, బత్తిని సదానందం, ఏదునూరి వెంకట్రాజం, మాలోతు శంకర్ నాయక్, బొట్టు బిక్షపతి,గోకల రాజయ్య, మహేందర్, పసునూరి సునిల్ తదితరులు పాల్గొన్నారు.

# కాజీపేట తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

*ప్రభాతవార్త సుబేదారి:*



కాజీపేట తహసీల్దార్ కార్యాలయాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తహసీల్దార్ కార్యాలయంలోని రికార్డుల గది ని పరిశీలించారు. కార్యాలయంలోని అధికారులు, సిబ్బందిని గురించి అడిగి తెలుసుకున్నారు. భూభారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల గురించిన వివరాలను తహసీల్దార్ భావు సింగ్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తహసీల్దార్, నాయబ్ తహసీల్దార్, సర్వేయర్, ఆర్ఐలతో రెవెన్యూ సంబంధిత అంశాలపై కలెక్టర్ మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి కొణిజెటి రోశయ్య జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాల వేశారు. ఈ సందర్భంగా నాయబ్ తహసీల్ధార్ ప్రణయ్ కుమార్, ఆర్ఐలు, కార్యాలయ ఉద్యోగులు ఉన్నారు.

# పింగిళి కళాశాలలో చేనేత సాంప్రదాయ దినోత్సవం!

*ప్రభాతవార్త హనుమకొండ విద్యా విభాగం జులై 4:*

స్థానిక పింగిళి ప్రభుత్వ మహిళ డిగ్రీ అండ్ పీజీ కళాశాల, హన్మకొండలో శుక్రవారం నాడు "సాంప్రదాయ చేనేత దినోత్సవం" నిర్వహించామని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి చంద్రమోళి తెలియజేశారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రతి నెలలో మొదటి శుక్రవారం రోజున కళాశాలలో అధ్యాపకులు, అధ్యాపకేతరులు చేనేతతో తయారైన నూలు దుస్తులను ధరిస్తూ,చేనేతను ప్రోత్సహించే కార్యక్రమాన్ని, అలాగే మన సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షి ంచుకోవాలని నిర్ణయించడం జరిగిందని వివరించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా. జి సుహాసిని, ఐ క్యు ఏసీ కోఆర్డినేటర్ డా. సురేష్ బాబు, అకడమిక్ కోఆర్డినేటర్ డా. ఎం అరుణ , ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డా అరుణ మరియు భోధన బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శం

*ప్రభాతవార్త సుబేదారి:*

మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శమని అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి తెలిపారు. శుక్రవారం అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశం మందిరంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ దొడ్డి కొమురయ్య, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటంలో నేల రాలిన తొలి అమరుడని, నిరంకుశ పాలన నుంచి స్వేచ్ఛ వాయువులు పీల్చేందుకు ఆత్మ గౌరవ పతాకాన్ని ఎగుర వేసేందుకు ప్రాణాలు పణంగా పెట్టిన గొప్ప యోధుడు కొమురయ్య అని , ఆయన చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వై వి గణేష్, బీసీ సంక్షేమ అధికారి లక్ష్మణ్, కార్పొరేటర్ మానస రాంప్రసాద్, బిసి సంఘ నాయకులు ఏ. శ్రీనివాస్ యాదవ్ బి. శ్యామ్ యాదవ్, పి.రమేష్, బిక్షపతి, కె. ప్రకాష్, నరసింహులు, అంకయ్య ఇతర అధికారులు, కలెక్టరెట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించిన సిఐ సీతా రెడ్డి

*జూలై 4, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:ప్రతినిత్యం హన్మకొండ బస్టాండు కు వందలాది బస్సులు రావడంతో హనుమకొండ బస్టాండ్ జిల్లా కేంద్రంగా ఉండడం తో ప్రతినిత్యం ఖమ్మం, నర్సంపేట, భూపాలపల్లి, కాలేశ్వరం, ఎటునాగారం హైదరాబాద్, కరీంనగర్ తదితర ప్రాంతాల నుండి వందలాది బస్సులు బస్టాండుకు రావడంతో బస్టాండ్ సమీపం మొత్తం రద్దీగా ఉండి అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. హనుమకొండ ట్రాఫిక్ సిఐ గా సీతా రెడ్డి వచ్చిన దగ్గరనుంచి హనుమకొండ టౌన్ లోని అనేక ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణకు తనదైన శైలిలో రోడ్డుకి ఇరువైపులా ట్రాఫిక్ క్లియర్ అయ్యేవిధంగా డివైడర్స్ ను ఏర్పాటు చేయడంతో వాహనదారులు ఊపిరి పీల్చుకొని సీతా రెడ్డిని కొనియాడుతున్నారు. ఎప్పటికప్పుడు ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ సలహాలు తీసుకుంటూ ఆటో డ్రైవర్ కి కౌన్సిలింగ్ ఇస్తూ ఆటో డ్రైవర్లు ప్రమాదాలకు గురి కావద్దని, ఎటువంటి మత్తు పానీయాలు తీసుకోకుండా ఆటో నడపాలని, ఎటువంటి ప్రమాదాలు చేయకుండా ప్రజలకు మంచి రవాణా సౌకర్యం కల్పించాలని తెలుపుతూ ప్రతినిత్యం కౌన్సిలింగ్ ఇస్తున్నారు. అంతేకాక హనుమకొండ టౌన్ లో నిబంధన విరుద్ధంగా రోడ్లపై ఉన్న దుకాణాలను తొలగించి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నారు. తన పరిధిలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు సీతారెడ్డి ప్రతిరోజు ట్రాఫిక్ లో తిరుగుతూ, తన సిబ్బందితో పర్యవేక్షణ చేస్తూ ప్రమాదాలు జరగకుండా చూడడమే కాకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తూ ప్రమాదాలకు జరగకుండా చూడడంతో హనుమకొండ ప్రజలు ట్రాఫిక్ సిఐ సితారెడ్డిని అభినందిస్తున్నారు.




# రాష్ట్ర యువతను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీజాబ్ క్యాలెండర్ ను వెంటనే రిలీజ్ చేయాలి

*జులై 4, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

క్యాలండర్ రిలీజ్ చెయ్యాలి, నోటిఫికేషన్స్ ఇవ్వాలంటూ శుక్రవారం విద్యార్థి, నిరుద్యోగులు తలపెట్టిన ఛలో సెక్రటేరియట్ ను భగ్నం చేస్తూ హన్మకొండ లో, అలాగే రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్వి నాయకులను అక్రమంగా ముందస్తు అరెస్ట్ లు చెయ్యడాన్ని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి తీవ్రంగా ఖండిస్తూ ప్రకటన విడుదల చేశారు.జాబ్ క్యాలండర్ రిలీజ్ చెయ్యాలి, నోటిఫికేషన్స్ ఇవ్వాలంటూ శుక్రవారం విద్యార్థి, నిరుద్యోగులు ఛలో సెక్రటేరియట్ పిలుపునివ్వడంతో ప్రభుత్వం బయపడి అన్ని జిల్లాల్లో నిరుద్యోగులను, బీఆర్ఎస్వి కార్యకర్తలను అక్రమంగా అరెస్ట్ చేయడం దుర్మార్గం. భయం గల్ల కోడి బజార్ల గుడ్డు పెట్టినట్టుంది ప్రభుత్వం వ్యవహారం. ఛలో సెక్రటేరియట్ పైన ఉన్న భయం నోటిఫికెషన్స్ ఇవ్వడం విషయంలో ఎందుకు లేదు?ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలిస్తామన్న హామీ ఏమైంది రేవంత్ రెడ్డి గారు?ఎన్నికల ముందు నిరుద్యోగ సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. కానీ, మీ కాంగ్రెస్ పార్టీలో ఉన్న నిరుద్యోగ సమస్యను పరిష్కారం చేసారు, .అక్రమంగా అరెస్ట్ చేసినవారిని వెంటనే విడుదల చేయాలి. నిరుద్యోగ యువత మీద పెట్టిన అన్ని అక్రమ కేసులను తొలగించాలి అని రాకేష్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# తెలంగాణ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య

*జులై 4, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:బాలసముద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం నందు తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి ని బీఆర్ఎస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినికాంత్ అధ్యక్షతన శుక్రవారం రోజున నిర్వహించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ... నిజాం నిరంకుశ పాలనకు, దొరల పెత్తందారీ విధానానికి వ్యతిరేకంగా పోరాడి అమరుడైన బహుజన బిడ్డ దొడ్డి కొమురయ్య అని అన్నారు. తెలంగాణ ప్రజలను చైతన్య పరిచింది. బాంచెన్ దొరా నీ కాళ్లు మొక్కుతా అన్న బడుగు జీవుల చేత ఆయుధాలు పట్టించిన వీరుడు అని తెలిపారు. గ్రామాల్లో ప్రజల వెట్టిచాకిరి రద్దు కోసం, పన్నులకు వ్యతిరేకంగా పోరాడారు అని అన్నారు.కొమురయ్య బలి దానం తెలంగాణ సాయుధ పోరాటానికి పురుడు పోసింది.తెలంగాణ కోసం పోరాడిన మహనీయులకు గుర్తింపును ఇచ్చి, వారి జయంతులను, వర్ధంతులను అధికారికంగా నిర్వహించిన ఘనత కేసీఆర్ గారిది, బీఆర్ఎస్ పార్టీది అని అన్నారు.కార్యక్రమంలో కార్పొరేటర్ సంకు నర్సింగ్, నియోజకవర్గ కన్వీనర్ జనార్ధన్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు ఉడతల సారంగపాణి, తండమల్ల వేణు, మేకల బాబు రావు, డివిజన్ అధ్యక్షులు దువ్వ కనకరాజు, కోటేశ్వర్ రావు, నాయకులు దూలం వెంకన్న, దేవుళ్లపెల్లి జానికిరాములు, మర్యాల కృష్ణ, శంకర్, విజయ్ కుమార్, మహేందర్, రామ్మూర్తి, దేవమ్మ, వినీల్ రావు, బచ్చు అనిల్ కుమార్,విద్యార్థి నాయకులు శరత్ చంద్ర, రాకేష్ యాదవ్, రాజ్ గోపాల్, వీరాస్వామి, శ్రీకాంత్ చారి, ఆర్ కే నరేంద్ర, వినోద్, స్నేహిత్, పబ్బతి రాకేష్, ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కె.రోశయ్య జయంతి వేడుకలు

*ప్రభాతవార్త సుబేదారి:*

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు, కర్ణాటక మాజీ గవర్నర్ గా వ్యవహరించిన కొణిజేటి రోశయ్య జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు హనుమకొండ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అధికారికంగా జయంతి వేడుకలను జరిపారు. కె.రోశయ్య గారి చిత్రపటానికి అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమములో జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, జిల్లా పౌరసరఫరాల అధికారి కొమరయ్య, కలెక్టరేట్ ఏవో గౌరీ శంకర్, ఇతర అధికారులు, కలెక్టరేట్ లోని వివిధ శాఖల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# భావి భారత పౌరులతో జిల్లా కలెక్టర్ మాటా మంతి

విద్యార్థులతో కలిసి ముచ్చటిస్తూ భోజనం చేసిన కలెక్టర్ దివాకర టి.ఎస్.

విద్యార్థులకు నాణ్యమైన విద్య,మంచి పౌష్టికాహారం అందించాలని ఆదేశాలు.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** ఏటూరునాగారం మండలం చిన్నబోయినపల్లి ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ ఉన్నత బాలుర పాఠశాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఆశ్రమ ఉన్నత పాఠశాల పరిసరాలను పరిశీలించడంతో పాటు వంట గదిని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కలెక్టర్ విద్యార్థులతో కలిసి ముచ్చటిస్తూ భోజనం చేశారు. కలెక్టర్ విద్యార్థులతో కలిసి భోజనం చేయడంతో విద్యార్థులు చాలా ఆనందపడ్డారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిసరాలు నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రతి విద్యార్థి నడవడికను, ఆరోగ్యయ పరిస్థితి ఉపాధ్యాయులు నిత్యం పరిశీలిస్తూ ఉన్నత చదువులు చదివే విధంగా నాణ్యమైన బోధన చేయాలని సూచించారు. ప్రభుత్వం సూచించిన మేరకు ప్రతిరోజు మెనూ పాటించాలని, సమయానికి ఆహారం అందించడంతో పాటు మెరుగైన విద్యను బోధించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు నూతన పరిజ్ఞానంతో విద్యా బోధన అందించాలని, కార్పొరేట్ స్థాయి పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏటిడిఓ క్షేత్రయ్య,తహసిల్దార్ జగదీశ్వర్, ఎంపిడిఓ కుమార్ యాదవ్, పాఠశాల ప్రధానో ఉపాధ్యాయులు ఈసం రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, దితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వైద్యుల పై అప్రమత్తంగా ఉండాలి.జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,



ఏటూరునాగారం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. అకస్మిక తనిఖీ చేసి, హాస్పిటల్లోని, క్యాజువల్టీ, పి.ఎన్.సి., డెంగ్యూ వార్డులను పరిశీలించి, రోగుల యొక్క ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, వారికి అందుతున్న వైద్య సేవలు తీరును,మెనూ ప్రకారంగా అందజేస్తున్న భోజన సౌకర్యాన్ని రోగులను అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్కు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని హాస్పిటల్ సూపరిండెంట్ సురేష్ కు తెలిపారు.అలాగే హాస్పిటల్ బిల్డింగును పరిశీలించి కారిడార్లో లీకవుతున్న నీటి తిరును కూడా అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరిండెంట్ డాక్టర్ సురేష్ ఆసుపత్రి స్టాఫ్ నర్సులు సిబ్బంది పాల్గొన్నారు.

## ముంపు ముప్పుపై అప్రమత్తంగా ఉండాలి.

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** ఏటూరునాగారం మండలంలోని రామన్నగూడెం కరకట్టను, మంగపేట లోని పొడుమూరు కరకట్టను, గోదావరిలో వరద ప్రవాహాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే వరద కాలాన్ని దృష్టిలో ఉంచుకుని, సకాలంలో నివాస గ్రామాలను ఖాళీ చేయాల్సిన అవసరం తలెత్తిన పక్షంలో తగిన చర్యలు తీసుకోవడానికి, గోదావరి నదిలో నీటి మట్టం పెరుగుదలపై నిరంతరం పై అధికారులకు నివేదించాలని సాగునీటి శాఖ, ఎంపీడీఓ, తహసీల్దార్, సిబ్బందికి సూచించారు. అలాగే, ప్రమాదకర ప్రాంతాల్లో తగినంత ఇసుక బస్తాలను సిద్ధంగా ఉంచాలని ఆయన ఆదేశించారు.గోదావరి నదిలో నీటి మట్టం పెరుగుదలపై 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని, వరద సమయంలో సకాలంలో చర్యలు తీసుకోవడానికి కట్టుదిట్టమైన పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇర్రిగేషన్ ఈ ఈ జగదీశ్వర్, తహశీల్దార్ జగదీష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతి వేడుకలు.

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,

దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతి పురస్కరించుకొని శుక్రవారం జిల్లా సంక్షేమ భవన్ లో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధ్వర్యంలో దొడ్డి కొమరయ్య వర్ధంతిని ఘనంగా నిర్వహించినారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కొమురయ్య చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం ప్రారంభమవడానికి భూమికోసం, భుక్తికోసం, విముక్తి ఉద్యమంగా పోరాటం మారడానికి దొడ్డి కొమరయ్య అమరత్వమే ప్రధాన కారణంమని ,తెలంగాణ సాయుధ పోరాటానికి మహోన్నత ఉద్యమానికి ఆద్యుడు, తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సర్దార్ సింగ్,నరిగె రాజుకుమార్, జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు, సాంబయ్య ,జిల్లా కురుమ సంఘం ఉప అధ్యక్షుడు యార మల్లయ్య, గోవింద రాజుకుమార్, కురుమ యువ చైతన్య అధ్యక్షుడు నరిగె సంపత్ ,ములుగు మండల అధ్యక్షుడు రాసా కుమార్, ములుగు జిల్లా కోశాధికారి తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియషణ్ ములుగు జిల్లా అధ్యక్షుడు గుల్లగట్టు సంజీవ, ఎస్సీ వెల్ఫేర్ అధికారి లక్ష్మన్, బిసి కార్యాలయ సిబ్బంది, బిసి వెల్ఫేర్ శాఖా ఉద్యోగులు సరిత, మానస, రేణుక, సాదలు, కుమారస్వామి, ప్రతాప్, గోపాల్ చారి రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కే.రోశయ్య జయంతి వేడుకలు.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు, కర్ణాటక మాజీ గవర్నర్ గా వ్యవహరించిన కొణిజేటి రోశయ్య జయంతిని పురస్కరించుకుని శుక్రవారం కలెక్టరేట్ లో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి,జిల్లా పౌర సంబంధాల అధికారి యండి రఫిక్, కలెక్టరేట్ ఏ ఓ రాజ్ కుమార్, పర్యవేక్షకులు మహేష్ బాబు, సలీం రోశయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య రాష్ట్ర ముఖ్యమంత్రిగా, ఇతర రాష్ట్రాలకు గవర్నర్ గా విశిష్టమైన సేవలు అందించారని తెలిపారు. రోశయ్య రాజకీయ జీవితమంతా ప్రజల సంక్షేమం, నిస్వార్థ సేవకే అంకితమైందని ఆయన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొని రోశయ్య సేవల్ని స్మరించుకున్నారు.

# ములుగు వార్త

## జిల్లా పోలీస్ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి కొణిజేటీ రోశయ్య జయంతి వేడుకలు

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,



జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో జిల్లా పోలీస్ ల ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్.పి ఐపిఎస్ హాజరై రోశయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సుదీర్ఘకాలం ప్రజాసేవలో ఉంటూ ప్రజలకు సేవ చేసిన రోశయ్య జీవితం అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సదానందం, ఎస్బి ఇన్స్పెక్టర్ శంకర్, డిపిఓ సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఆర్ఐ లు స్వామి,సంతోష్, సిబ్బంది పాల్గొన్నారు.

## ములుగు జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు.

జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్.పి ఐపీఎస్.



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,** ములుగు జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని జూలై 4వ తేది నుండి జూలై 31 వరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి ఐపిఎస్ తెలపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు. బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి,బెదిరింపులకు గురిచేసే వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా,ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్టవ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ సూచించారు.ఈ క్రమంలో శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని జిల్లా ఎస్పి డాక్టర్ శబరిష్ ఐపిఎస్ సూచించారు.

## పేలిన ప్రెషర్ బాంబ్ పేలి చిద్రమైన కాలు.



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(వెంకటాపురం),ప్రభాత వార్త:** ఏజెన్సీలో మావోయిస్టులు అమర్చిన ప్రెషర్ బాంబ్ పేలిన సంఘటన తీవ్ర కలకలం రేపింది.ప్రశాంతంగా వున్న ఏజెన్సీ మరో సారి ఉలిక్కిపడింది. గ్రామస్తుల సమాచారం మేరకు..కొందరు వెదురు బొంగులతో రకరకాల వస్తువులు తయారు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఇదే విధంగాముకునూరు పాలెం గ్రామానికి చెందిన సోయం కామయ్య వెదురు బొంగుల కోసం తాపాల గుట్టకు వెళ్ళినట్లు సమాచారం.వెదురు సేకరించి తిరుగు ప్రయాణంలో వర్షం ఎక్కువకావడంతో చెట్టు క్రిందకు వెళ్ళే క్రమంలో మావోయిస్టులు అమర్చిన ప్రెషర్ బాంబ్ పై కాలు వేసినట్లు సమాచారం.కాగా ఆ ప్రెషర్ బాంబ్ పేలి అరిపాదం మొత్తం నుజ్జు నుజ్జు అయినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు.సోయం కామ య్య అరుపులు కేకలు,పేలిన బాంబ్ శబ్దంతో ఘటన స్థలంలోని ఆ వ్యక్తిని డోలి మోతతో గ్రామానికి గ్రామస్థులు తీసుక ొవచ్చినట్లు తెలుస్తుంది. గ్రామస్థులు 108 తెలియ పర్చగా వెంకటాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.వెంకటాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స చేసి ఏటూరునాగారం కు తరలించినట్టు తెలుస్తుంది.

# రోడ్లపైనే పశువుల అడ్డా

## పట్టించుకోని పంచాయతీ అధికారులు భయాందోళనలో వాహనదారులు



**ఏటూరు నాగారం జులై 4 ప్రభాత వార్త:** ఏటూరు నాగారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారుల రోడ్లపై పశువులు అడ్డా వేయడంతో వాహనదారులు ఏ ప్పుడు ఏం జరుగుతుందో అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు నిత్యం రద్దీగా ఉండే రోడ్లపై పశువుల సంచారం తో ప్రజలు వాహన దారులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి సమయంలో పశువులు రోడ్లపై ఉండడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, గతంలో పలు ప్రమాదాలు జరిగాయని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు .పశువులు ప్రతిరోజు రోడ్లపైనే ఉంటున్న గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి. గ్రామపంచాయతీ కార్యాలయం ముందు బస్టాండ్ సెంటర్ నందు ఉదయం నుండి సాయంత్రం వరకు పశువులు రోడ్లపై అడ్డవేసిన తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్న పంచాయతీ అధికారుల తీరుపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పంచాయితీ అధికారులు రోడ్లపై పశువులు లేకుండా చర్యలు చేపట్టాలని పశువుల యజమానులతో చర్చించి పశువులను రోడ్లపై వదిలితే కఠిన చర్యలు చేపడతామని హెచ్చరించాలని పలువురు సూచిస్తున్నారు .రోడ్లపై ఉన్నటువంటి పశువుల ను బంధేల దొడ్డీ లో పెట్టి పశువుల యజమానులను పిలిపించి జరిమానా లు విధిస్తే కొంతమేర నియంత్రణ జరగవచ్చు అని పలువురు అభి.ప్రాయం వ్యక్తం చేస్తున్నారు ఏది ఏమైనా పంచాయతీ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి రోడ్లపై పశువులు లే కుండా చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలి

## ప్రియనేస్తం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పింగళి నాగరాజు

## విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ



**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):** సమాజంలో నిరుపేద విద్యార్థులకు అండగా ఉంటూ వారికి మౌలిక వసతులు తీర్చడంలో ప్రియనేస్తం చారిటబుల్ ముందున్నదని లక్షీ ్మదేవిపేట స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని నర్సింగాపూర్ గ్రామం మండల పరిషత్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఎల్ సి ఐ ఎఫ్ ఏరియా లీడర్ లయన్ దీపక్ భట్టాచార్జి పుట్టినరోజు సందర్భంగా ప్రియనేస్తం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పింగిలి నాగరాజు ఎంపీపీఎస్ నర్సింగాపూర్ పాఠశాలలో 25 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంప్లెక్స్ హెడ్మాస్టర్ చంద్రశేఖర్ హాజరై మాట్లాడుతూ.. సేవా భావమే లక్ష ్యంగా పనిచేస్తున్న ప్రియనేస్తం ట్రస్టు అధ్యక్షులు పింగిలి నాగరాజు అభినందనీయులనీ, నిరుపేద విద్యార్థుల సంక్షేమం కోసం చేస్తున్న సేవలు మరువలేమని, ములుగు జిల్లాలో ప్రస్తుతం ట్రస్టు ఆధ్వర్యంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను ఆయన ఈ సందర్భంగా కొనియాడారు. లక్షీ ్మదేవిపేట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు లక్ష రూపాయలతో టాయిలెట్స్ నిర్మించారని, తిరిగి నర్సింగాపూర్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సర్వే మధు కోరిన వెంటనే విద్యార్థులకు స్కూలు బ్యాగులు అందించారని అన్నారు. అనంతరం ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు సింగిల్ నాగరాజు మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన విద్యను బోధించాలని, నేటి బాలురే రేపటి భావిభారత పౌరులని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింగాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.డి సర్వర్ అహ్మద్, కాంప్లెక్స్ అసిస్టెంట్ సెక్రెటరీ సూత్రాల రవి, సీనియర్ ఉపాధ్యాయులు పెండ్యాల సలేంద్రం, సుమన్, అంగన్వాడి టీచర్ ఎర్రబెల్లి సరోజన, పూర్వ విద్యార్థులు అల్లం రాజు, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో పరిసరాల పరిశుభ్రత ముఖ్యం

## డాక్టర్ చీర్ల శ్రీకాంత్



**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):** పరిసరాల పరిశుభ్రత పాటించాలని డాక్టర్ చీర్ల శ్రీకాంత్ అన్నారు. మండలంలోని బూర్గుపేట గ్రామంలో గల ట్రైబల్ వెల్ఫేర్ బాలుర వసతి గృహాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. వర్షాకాలంలో పాఠశాల ఆవరణలో పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, యాజమాన్యాన్ని ఆదేశించారు. అనంతరం వంటశాలను పరిశీలించారు. వంటకు ఉప యోగించే పాత్రలు ముడి సరుకులను తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలను తొలగించాలని, నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని అన్నారు. అనంతరం 40 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులను అందజేశారు. విద్యార్థులకు ఏమైనా అనారోగ్య సమస్యలు వెంటనే స్థానిక ఆరోగ్య కార్యకర్తను వెంటనే సంప్రదించాలని, పరిస్థితి విషమంగా ఉంటే మండల కేంద్రంలోని ఆసుపత్రికి రావాలని అన్నారు. అనంతరం నల్లగుంట గ్రామంలో ఫ్రైడే డ్రై డే ను నిర్వహించారు. మండలంలోని కాలనీలలో వైద్య సిబ్బంది పర్యటించారు. ఇండ్లలో నిల్వ ఉన్న నీటిని ఎప్పటికప్పుడు పారబోయాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, నీరు నిల్వ ఉంటే వాటిపై దోమలు చేరి మలేరియా, డెంగ్యూ వంటి ప్రమాదకరమైన వ్యాధులు ప్రభలుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిత, ఎమ్ ఎల్ హెచ్ పి నవీన్, ఏఎన్ఎం లు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 7న నిరసన కార్యక్రమం

## ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి



**ములుగు, జూలై 4, ప్రభాతవార్త :** కాంగ్రెస్ నాయకుల అరాచకాలు అవినీతి అక్రమాలు ప్రశ్నిస్తున్న గొంతుకల అణచివేతలపై పత్రిక విలేకరులపై జరుగుతున్న దాడులను వ్యతిరేకిస్తూ ఈనెల 7న ప్రజా నిరసన కార్యక్రమం చేపట్టి తీరుతామని ములుగు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ జడ్పీ ఛైర్పర్సన్ బడే నాగజ్యోతి ఒక ప్రకటనలు తెలిపారు. కాంగ్రెస్ నాయకుల వేధింపులకు నియోజకవర్గంలో ఇప్పటికీ ముగ్గురు బలిదానం అయ్యారు. ఇందిరమ్మ ఇండ్లు రాలేదని ప్రశ్నించినందుకు కాంగ్రెస్ నాయకులు, పోలీసులు బెదిరింపులకు గురి చేసినందుకు గాను ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డ చుక్క రమేష్ కుటుంబానికి అండగా ఏటురు నాగారం నుండి వస్తున్న క్రమంలో పోలీసులు అడ్డుకొని పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం తప్పు చేయని మంత్రి ధనసరి అనసూయకు భయమెందుకు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల అవినీతి అక్రమలకు నిరసనగా ఈనెల 7న చేపట్టబోయే కార్యక్రమానికి పర్మిషన్ కోసం దరఖాస్తు చేయగా గంట వ్యవధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు చేయడం ప్రజాసామ్యాన్ని కూని చేయడమేననిఅని అన్నారు. మంత్రి సీతక్క భయంతోనే అధికారుల మీద ఒత్తిడి తీసుకువచ్చి సిటీ యాక్ట్ అమలు చేపించడం, ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేయడమేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రి సీతక్క, పోలీసులు ఎన్ని అడ్డంకులు సృష్టించిన ప్రజాస్వామ్య బద్ధంగా ములుగు జిల్లా ప్రజల స్వేచ్ఛ కోసం బిఆర్ఎస్ పార్టీ శాంతియుతంగా ప్రజా నిరసన కార్యక్రమం చేపట్టుతాం..కాంగ్రెస్ నాయకుల అవినీతి పైన వార్తలు రాసిన పత్రికా విలేకరుల మీద భౌతికంగా దాడులు చేయడం జరిగిందని అన్నారు. ఇసుక దందాలు అవినీతి అక్రమాలు , భూ కబ్జాలు, ప్రశ్నించిన వారి పైన దాడులు ములుగు నియోజకవర్గంలో విచ్చలవిడిగా పెరిగిపోతున్నవనీ, కాంగ్రెస్ పార్టీ నాయకుల అవినీతి అక్రమాలను ప్రశ్నిస్తున్న సోషల్ మీడియా వారియర్స్ ను,జర్నలిస్టులను వేధిస్తూ కేసులు పెడుతూ,భౌతిక దాడులు చేస్తూ భయపెడుతున్న పోలీసులకు కాంగ్రెస్ నాయకులకు వ్యతిరేకంగా ఈ నెల 7న ప్రజా నిరసన కార్యక్రమం ములుగు జిల్లాలో చేసి తీరుతామని అన్నారు.ఈ కార్యక్రమానికి జిల్లా పార్టీ నాయకులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటీసీలు, మాజీ ఆత్మ ఛైర్మన్లు, పిఏసిఎస్ ఛైర్మన్లు, డైరెక్టర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని ఆమె కోరారు.

# ఏటూరునాగారం వార్త

# కెవిపిఎస్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

**ప్రభాతవార్త ఏటూరు నాగారం :** మండల కేంద్రంలోని ఎస్ఎల్ఎన్ ఫంక్షన్ హాల్ నందు కెవిపిఎస్ సంఘ సమావేశంను శుక్రవారం నిర్వహించగా ఈ సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు హాజరై ములుగు జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని జిల్లా నూతన అధ్యక్షులుగా అంబాల మురళి, జిల్లా నూతన ప్రధాన కార్యదర్శిగా రత్నం.ప్రవీణ్, జిల్లా ఉపాధ్యక్షులుగా గుగ్గిళ్ళ.దేవయ్య,మాణిక్యం, యాసం.రమేష్, సహాయ కార్యదర్శులుగా జన్ను దేవేందర్, నరేష్ కమిటీ సభ్యులుగా గుండమల్ల ప్రసాద్, పసుల కోటయ్య, బొడ్డు మహేష్, ప్రదీప్, మహేందర్, యాదగిరి, సువర్, సమ్మయ్య, గోగు.మల్లయ్య, యనమల్లా.ప్రవీణ్ కుమార్, మరియు మంగపేట, తాడ్వాయి మండలాల నుంచి ఒక్కొక్కరిని జిల్లా కమిటీ లోకి తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు . అనంతరం నూతన జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ఈ జిల్లా వ్యాప్తంగా ఉన్న సామాజిక అసమానతలను కుల వివక్షతను రూపుమాపడం కోసం జిల్లా కమిటీగా అలుపెరుగని పోరాటాలు చేస్తూ ప్రజలను చైతన్యవంతులు చేయడం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలియజేస్తూ నూతన కమిటీ ఎన్నిక కు సహకరించిన రాష్ట్ర కమిటీ అదే విధంగా జిల్లా ప్రజాతంత్ర ఉద్యమ బాధ్యులకు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.





# ఘనంగా ధ్వజస్తంభ వార్షికోత్సవ వేడుకలు

## ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన ఉమా రామలింగేశ్వర స్వామి

**ప్రభాతవార్త జూలై 4 ఏటూరునాగారం:** మండల కేంద్రంలోని శ్రీ ఉమా రామ లింగేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం ధ్వజస్తంభ వార్షికోత్స వ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఉదయం భక్తజన సమూహం నడుమ ఉమారామ లింగేశ్వర స్వామి వారికి సహస్ర ఘటాభిషేకం నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం మహా అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ మదుగూరిప్రసాద్, తిరుపతి, కిరణ్ ,కర్ల అరుణ ,రామ్ లాల్, పాలకుర్తి పాపన్న గురుస్వామి, తదితరులు పాల్గొన్నారు

# భూక్య జంపన్న అధ్వర్యంలో మెగా జాబ్ మేళా

**ములుగు, జూలై 4, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలో భూక్య జంపన్న ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించగా వివిధ గ్రామాల నుండి ఎంతోమంది యువతీ, యువకులు మెగా జాబ్ మేళాకు రావడం జరిగింది. మెగా జాబ్ మేళాలోని సెలెక్ట్ అయినా యువతీ, యువకులకు నేరుగా అప్పైంట్మెంట్ లెటర్ ఇప్పించి యువతకు ఉపాధి అందించారు.భూక్య జంపన్న మాట్లాడుతు ఈ సమాజం లో పేదరిక నిర్ములనకై తనవంతుగా ప్రజలకు సేవ చేయడమే తన లక్ష ్యం అన్ని అన్నారు.విద్య, వైద్యం, ఉపాధి తన అంతిమ లక్ష ్యం అన్ని అన్నారు.యువతీ యువకులు తమ సొంత కాళ్ళ మీద తాము నిలబడి కుటుంబానికి అండగా ఉండాలినీ అన్నారు.నేటి యువత దేశానికి ఆదర్శం అనీ అన్నారు. ప్రజలకు సేవ చేయడమే ఆ దేవుడు నాకిచ్చిన పెద్ద వరం అని వాక్యానిచ్చారు.ఈ కార్యక్రమానికి వివిధ మండలాల నుండి మరియు వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో వచ్చిన యువతీ, యువకులు.ఇంతటి చక్కని అవకాశాన్ని కల్పించిన భూక్య జంపన్న గారికి ధన్యవాదములు తెలిపిన యువతీ యువకులు.



## వాహన తనిఖీల్లో 72 వాహనాలు సీజ్

**ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి**

**యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి**

**కాటారం డిఎస్ పి సూర్యనారాయణ**

*కాటారం, జూలై 4, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం కాటారం డిఎస్పీ సూర్యనారాయణ ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. గంటగూడెం లో రెండు గంటలపాటు నిర్వహించిన వాహన తనిఖీల్లో 72 వాహనాలను పోలీసులు సీజ్ చేశారు. మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని, మైనర్లకు వాహనాలు ఇచ్చి నడిపించరాదని, చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వడం ద్వారా రోడ్డు ప్రమాదాలు జరుగుతాయని కేసులలో ఇరుక్కోవాల్సి వస్తుందని, 18 సంవత్సరాలు దాటిన యువతి,యువకులు లైసెన్స్ తీసుకొని వాహనాలు నడిపించాలని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ద్విచక్ర వాహనాలపై వెళ్ళే వాహనదారులు హెల్మెట్ ధరించాలని డిఎస్పి సూర్యనారాయణ అన్నారు. తల్లిదండ్రులు తమ సెల్ ఫోన్ లను పిల్లలకు ఇవ్వవద్దని వాటిని చూడడం ద్వారా ఇతర వ్యసనాలకు లోనవుతున్నారని, పసిపాపలు ఆడుకోవడానికి లేదా ఏడవకుండా ఉండడానికి సెల్ ఫోన్లను ఇవ్వడం ద్వారా కాంతి కిరణాలతో పిల్లల కళ్ళు దెబ్బతింటాయని డిఎస్పీ వివరించారు. ట్రాఫిక్ నిబంధనలు ఇతర అంశాలను కార్డెన్ సెర్చ్ లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిఐ నాగార్జున రావు, ఎస్సై లు మ్యాక అభినవ్, మహేందర్ కుమార్ యాదవ్, సివిల్ పోలీసులు పాల్గొన్నారు.

## కేయూ స్నాతకోత్సవ సన్నాహక కార్యక్రమం

*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 4 ప్రభాతవార్త :*



కాకతీయ యూనివర్సిటీ 23వ స్నాతకోత్సవానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. శుక్రవారం కేయూ ఆడిటోరియంలో స్నాతకోత్సవ కార్యక్రమానికి సంబంధించిన ముందస్తు సన్నాహక కార్యక్రమాన్ని (రిహార్సల్స్) నిర్వహించారు. రెండు గంటలపాటు కొనసాగిన ఈ కార్యక్రమంలో అకాడమిక్ సెనేట్ పొసిషన్, విద్యార్థులకు పి.ఎచ్.డి, పీజీ గోల్డ్ మెడల్స్ ఇవ్వడాన్ని ఆడిటోరియం వేదికపై ముందస్తు అభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఈసీ మెంబర్లు, అన్ని ఫ్యాకల్టీల డీన్స్, స్నాతకోత్సవ కమిటీ కన్వీనర్లు, మెంబర్లు, ఇంజనీరింగ్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈనెల 7వ తేది (సోమవారం) కాకతీయ విశ్వవిద్యాలయ 23వ స్నాతకోత్సవాన్ని దృష్టిలో ఉంచుకొని, శుక్రవారం విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో పాలకమండలి సభ్యులు, డీన్లు, వివిధ కమిటీల సభ్యులు, ఇతర అధికారులు స్నాతకోత్సవ రిహార్సల్ నిర్వహించారు. స్నాతకోత్సవ ప్రొసీడింగ్స్‌లో యధాతథంగా జరిగే, అకాడమిక్ సెనెట్, అకాడమిక్ సెనెట్ సభ్యులు మార్చ్‌పాస్ట్, డీన్ లు పీహెచ్‌డీ అవార్డుల ప్రధానం, గోల్డ్‌మెడల్ ప్రధానం రిహార్సల్ చేశారు. రిహార్సల్ ద్వారా లోటుపాట్లను గ్రహించి సరిదిద్దుకోవటం జరుగుతుందని వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి సూచించారు. ఈకార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రంతో పాటు ఇతరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌వి కేయూ నేతల అక్రమ అరెస్ట్

*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 4 ప్రభాతవార్త :*

రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగుల ఛలో సెక్రెటరేట్ పిలుపులో భాగంగా ఆ కార్యమానికి వెళ్లకుండా బీఆర్ఎస్‌వి కేయూ సీనియర్ నేత డాక్టర్ పాలమాకుల కొమురయ్య, సంగాల సూర్య కిరణ్, గొల్లపెల్లి వీరాస్వామి, బీఆర్ఎస్‌వి ఇంఛార్జ్ జెట్టి రాజేందర్‌ను కేయూ స్టేషన్ పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా జెట్టి రాజేందర్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 2లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందని విమర్శించారు. నిరుద్యోగుల తరుపున పోరాడుతున్న వారిని అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని, అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా భవిష్యత్తులో నిరుద్యోగుల తరుపున ఎన్నో పోరాటాలు చేస్తామన్నారు.

## ప్రజా ప్రతినిధిగా కొణిజేటి రోశయ్య గొప్ప సేవలు అందించారు

**జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*



ప్రజా ప్రతినిధిగా కొణిజేటి రోశయ్య గొప్ప సేవలందించారని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతిని పురస్కరించుకుని గురువారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా యువజన క్రీడలు శాఖ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని రోశయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కొణిజేటి రోశయ్య రాష్ట్ర ముఖ్యమంత్రిగా, ఇతర రాష్ట్రాలకు గవర్నర్ గా విశిష్టమైన సేవలు అందించారని తెలిపారు. రోశయ్య రాజకీయ జీవితమంతా ప్రజల సంక్షేమం, నిస్వార్థ సేవకే అంకితమైందని ఆయన సేవలను గుర్తు చేశారు. ఆచరణలో సాధారణత, పరిపాలనలో ప్రతిభ ఆయన ప్రత్యేకతని కొనియాడారు. ఉమ్మడి రాష్ట్రంలో 16 సార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టిన ఘనత రోశయ్యకు దక్కుతుందని తెలిపారు. సుదీర్ఘ కాలం ప్రజా ప్రతినిధిగా సేవలు అందించిన రోశయ్య జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది రోశయ్య సేవల్ని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రఘు, ఆర్డీఓ రవి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి

**- ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



రెవెన్యూపరంగా వివిధ అంశాల్లో ఎలాంటి పెండింగ్ ఉండకూడదని, మండలాల్లో వైద్యసేవలు మెరుగు పడాలని, ప్రభుత్వం రూపొందించిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా తెలిపారు. శుక్రవారం దేవరుప్పుల మండల తహసీల్దార్ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, కేజీబివి ని కలెక్టర్ సందర్శించారు. ముందుగా మండల తహసీల్దార్ కార్యాలయంకి వెళ్లిన కలెక్టర్ భూభారతి సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను త్వరగా ఆన్‌లైన్‌లో నమోదు చేసి విచారణ పూర్తి చేయాలన్నారు. రెవెన్యూ కి సంబంధించిన ఏవీ కూడా పెండింగ్‌లో లేకుండా చూడాలన్నారు. వివిధ సమస్యలపైన ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. అనంతరం పిహెచ్‌సి కి వెళ్లి సంబంధిత రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించారు. ఓపీ, ఇన్ పేషంట్, డెలివరీ, ఫార్మసి, వ్యాక్సిన్, అసంక్రామిత వ్యాధుల రిజిస్టర్ లను పరిశీలించి ఎప్పటికప్పుడు వాటిని అప్డేట్ చేయాలన్నారు. పీహెచ్‌సీలో నార్మల్ డెలివరీ అయ్యేల చూడాలని మెడికల్ అధికారికి సూచించారు. క్లిష్టతరంగా ఉండే కేసులను మాత్రమే ఎంజీఎంహెచ్‌కి పంపాలన్నారు. టిబి ముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా టి.బి బారినపడే అవకాశం ఉన్న వారిని గుర్తించి స్క్రినింగ్ చేసి అవసరమైన వారికి ఎక్స్ రే చేసి, టిబి నిర్ధారణ పరీక్ష కి ల్యాబ్‌కి పంపాలన్నారు. వైద్యులు 24గంటలు అందుబాటులో ఉండి వైద్యంకోసం వచ్చిన వారికి సకాలంలో స్పందించాలన్నారు. చివరగా కేజీబివి కి వెళ్లి మధ్యాహ్న భోజనంకి సంబంధించిన రిజిస్టర్‌ని పరిశీలించి మెనూని తప్పకుండ పాలో అవ్వాలని, రిజిస్టర్‌లో టిఫిన్, లంచ్, డిన్నర్ సమయంలో మధ్యాహ్నం భోజన కమిటీ సభ్యులు తప్పకుండా సంతకం చేయాలన్నారు. విద్యార్థులు మంచిగా తింటేనే ఆరోగ్యం బాగుంటుందని.. చదువు మీదదృష్టి పెట్టడం వీలు అవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ యూనిఫామ్ తప్పకుండా ధరించాలన్నారు. పాఠ్యంశాల బోధన ఎలా ఉందని విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల తహసిల్దార్, మెడికల్ ఆఫీసర్, కేజీబీవీ ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశోధక విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇవ్వాలి

*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 4 ప్రభాతవార్త :*



ఫెలోషిప్ రాని పరిశోధక విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కేయూ విసి, కే.ప్రతాప్‌రెడ్డికి పరిశోధక విద్యార్థులు విజ్ఞప్తి చేశారు. కేరళ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో నాన్ ఫెలోషిప్ పరిశోధక విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ అందజేస్తున్నారని. తెలంగాణ రాష్ట్రంలో దాన్ని అమలు చేయాలని కోరారు. చాలామంది పరిశోధక విద్యార్థులకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయం లేకపోవడంవలన పరిశోధన చేయడంకోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇతర రాష్ట్రాల్లో యూనివర్సిటీలో పరిశోధన చేస్తున్న విద్యార్థులకు ప్రతినెల 8వేల రూపాయలు అందిస్తున్నారని, ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిశోధన చేస్తున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఫెలోషిప్‌రాని వారికి స్కాలర్‌షిప్స్ అందజేస్తామని హామీ ఇచ్చిందని, దాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీలో గతంలో పరీక్ష పేపర్‌ను టీని చేసే అవకాశం పరిశోధక విద్యార్థులకు ఇచ్చారని, ప్రస్తుతం దాన్ని తొలగించారని స్క్రూటినీ చేసే అవకాశం పరిశోధన ఇవ్వాలని కోరారు, పరిశోధక విద్యార్థులపై ఫీజులభారం మోపవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కేయూ పరిశోధక విద్యార్థులు డి. తిరుపతి, కేతపాక ప్రసాద్, ఆర్.నరేష్, కందికొండ తిరుపతి, రాజేందర్ పాల్గొన్నారు.

## కృష్ణవేణికి ఆర్థిక సహాయానికి హామీ

*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 4 ప్రభాతవార్త :*

కాకతీయ యూనివర్సిటీ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ పరిశోధక విద్యార్థిని మాచర్ల కృష్ణవేణి పదవ ఏసియా పారా తైక్వాండో పోటీలకు ఎంపికైంది. ఈనెల 28నుండి ఆగస్టు 2వరకు మలేషియాలో జరిగే పోటీలలో పాల్గొనడానికి రూ.1.50లక్షలు ఖర్చు అవుతుందని, ఆర్థిక సహాయం అందించాలని కేయూ ఉపకులపతి ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రంలను కోరారు. కేయూ విసి ఆచార్య ప్రతాప్‌రెడ్డి స్పందిస్తూ స్పోర్ట్స్ విభాగం నుండి ఆర్థికసాయం అందించాలని అధికారులకు సూచించారు. కృష్ణవేణి స్పందిస్తూ నా దగ్గర తగినంత ఆర్థికసాయం లేనందువల్ల దాతలు సహాయ సహకారాలు అందించాలని కోరారు. కాకతీయ యూనివర్సిటీకి పేరు ప్రతిష్టలు తీసుకురావడానికి నావంతుగా మెడల్ సాధించే ప్రయత్నం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సెల్ సంచాలకులు డాక్టర్ రాజు, ఆచార్య పెద్దమల్ల శ్రీనివాసరావు, ఆచార్య నరసింహాచారి ఆచార్య సమ్మయ్య ఆచార్య హనుమంతు తదితరులు పాల్గొన్నారు.



# అన్ని ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపట్టాలి

## టిఎస్ యుటిఎఫ్

## రాష్ట్ర అధ్యక్షులు చావ రవి

ప్రభాతవార్త ఖిలావరంగల్.

అన్ని ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపట్టాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వరంగల్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యుడు పోశాల కుమార్ స్వామి ఉద్యోగ విరమణ తిమ్మాపూర్ లోని గౌట్ ఏడెడ్ నూతన విద్యా నిలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పోశాల కుమారస్వామి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు చావ రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఈ విద్యా సంవత్సరం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల నమోదు పెరిగిందని దీనికి గల కారణం ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టడమే అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కావాలన్నా , ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరగాలన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టాలని స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి గారు అన్నారన్నారు,



కానీ రాష్ట్రంలో కేవలం 210 పాఠశాలల్లో మాత్రమే పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టడం బాధాకరం అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో నమోదు శాతం పెరగకపోవటానికి కారణం పూర్వ ప్రాథమిక విద్య లేకపోవటమే అని గుర్తించి రాష్ట్రంలోని అన్ని ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తరగతి గదికి ఒక ఉపాధ్యాయుడు, ఒక ప్రధానోపాధ్యాయులు , పాఠశాలలో కనీస సౌకర్యాలు కల్పిస్తే ప్రభుత్వ పాఠశాలలో నమోదు శాతం ఇంకా పెరిగే అవకాశం ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బడిబాట ప్రచార జాతలో తల్లిదండ్రులందరూ ఈ అభిప్రాయాన్ని వెలిబుచ్చారన్నారు. రాష్ట్రంలో ఉపాధ్యాయుల సర్దుబాటు అనే పేరుతో ఉపాధ్యాయులను ఒక జిల్లా నుంచి ఇంకో జిల్లాకు డిప్యూటేషన్ వేయడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు, ఇప్పటికైనా ఈ విధానాన్ని వెనక్కి తీసుకోవాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఎం ఈ ఓ పోస్టులను , డైట్ లెక్చరర్ పోస్టులను, బీఈడీ కళాశాల సీనియర్ లెక్చరర్ పోస్టులను భర్తీ చేసి వారి ద్వారా ప్రభుత్వ పాఠశాలల పర్యవేక్షణ చేస్తే ప్రభుత్వ విద్యా రంగంలో సత్ఫలితాలు ఇస్తాయని అన్నారు. ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను ఈ నెలాఖరు వరకు బడిబాటలో పెరిగిన విద్యార్థుల సంఖ్య కనుగుణంగా చేయాలన్నారు. గత మూడేళ్లుగా ఈ కుబేర్ లో పెండింగ్లో ఉన్నటువంటి బిల్లులను వెంటనే విడుదల చేయాలి అన్నారు. ఖాళీగా ఉన్న ప్రధానోపాధ్యాయుల పోస్టులతో పాటు స్కూల్ అసిస్టెంట్ పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని, ఉపాధ్యాయుల బదిలీల షెడ్యూల్ విడుదల చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు తాటికాయల కుమార్ ప్రధాన కార్యదర్శి సుజన్ ప్రసాదరావు ఆడిట్ కమిటీ సభ్యులు దుప్పటి కిరణ్ కుమార్ వరంగల్ ఆడిట్ కమిటీ కన్వీనర్ గుండు కర్ణాకర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

# వరంగల్ వార్త

## నేడు కేయూలో స్నాతకోత్సవంపై ప్రెస్‌మీట్

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 4 ప్రభాతవార్త :

ఈనెల 7వ తేది (సోమవారం) కాకతీయ విశ్వవిద్యాలయ 23వ స్నాతకోత్సవం దృష్టిలో ఉంచుకొని, ఈనెల 5వ తేది ఉదయం 12.00గంటలకు పత్రికా విలేఖరుల సమావేశం విశ్వవిద్యాలయ సెనెట్‌హాల్ లో నిర్వహిస్తునట్టు, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం ఉత్తర్వులు జారి చేశారు. 23వ స్నాతకోత్సవం హాజరుకదలచిన విలేఖరాలు వారి వారి అక్రిడిషన్ గుర్తింపు, ఫోటోతో 23వ స్నాతకోత్సవం పాస్‌లు జారిచేస్తాం అన్నారు.

**– ఈనెల 6న కేయూకు పనిదినం..:** ఈనెల 7వ తేది (సోమవారం) కాకతీయ విశ్వవిద్యాలయ 23వ స్నాతకోత్సవం దృష్టిలో ఉంచుకొని, ఈనెల 6వ తేది(ఆదివారం)ను పనిదినంగా ప్రకటిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం ఉత్తర్వులు జారీచేశారు. దీనికి బదులుగా అక్టోబర్ 4వ తేది (శనివారం)ని సెలవు దినంగా అ ఉత్తర్వులులో ప్రకటించారు.

## తెలంగాణ రైతాంగ పోరాట తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య

నరసింహుల పేట... జూలై 4 ప్రభాతవార్త.



తెలంగాణ రైతాంగ పోరాట తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జినకల రమేష్ అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 79 వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించి అనంతరం ఆయన మాట్లాడుతూ సాయుధ రైతాంగ పోరాట యోధులు కొమురయ్య ఆశయ సాధన కోసం నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజశేఖర్ ఏకే ఖాన్ శ్రీనివాస్ రమేష్ తోట సురేష్ సతీష్ గౌడ్ మల్లయ్య యాకయ్య రవీందర్ రెడ్డి రఘు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

### జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్.పి ఐపీఎస్

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో,ప్రభాత వార్త:



ములుగు జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని ఈ నెల రోజుల (జూలై 4వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి ఐపిఎస్ తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు. బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా , ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పి గారు సూచించారు. కావునా శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

## మాజీ ముఖ్యమంత్రి కొణిజేటీ రోషయ్య జయంతి వేడుకలు

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో,ప్రభాత వార్త:

జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో జిల్లా పోలీస్ ల ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మాత్యులు కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్.పి ఐపిఎస్ హాజరై రోశయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సుదీర్ఘకాలం ప్రజాసేవలో ఉంటూ ప్రజలకు సేవ చేసిన రోశయ్య జీవితం అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సదానందం, ఎస్ బి ఇన్స్పెక్టర్ శంకర్, డిపిఓ సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఆర్ఐ లు స్వామి, సంతోష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## మామిడిగూడెంలో గుడుంబా స్థావరాలపై ఎక్సయిజ్ అధికారుల దాడి

### వార్తకు స్పందన

గంగారం ప్రభాతవార్త



మండలంలోని దుబ్బగూడెం జీపి మామిడిగూడెం లో గుడుంబా స్థావరాలపై ఘటన అనే శీర్షకను జులై 01, బుధవారం నా వార్త పత్రికలో ప్రచురించాగా వరంగల్ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావ్,మహబూబాబాద్ డిపిఈఓ బి,కిరణ్ ఆదేశాల మేరకు గూడూరు సిఐ భిక్షపతి,గంగారం మండలంలోని మామిడిగూడెం లో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించి,20లీటర్ల నాటు సారా,తో పాటు,500 లీటర్ల బెల్లం పానకం ను ధ్వంసం చేశారు,మామిడిగూడెం కు చెందిన,చెన్నూరి కృష్ణమూర్తి,జనగం వెంకటేశ్వర్లు,గందర్ల పాపయ్య,గందర్ల పాపయ్య,గందర్ల లక్ష్మీ ్మ, జనగం లక్ష్మీ ్మ,జనగం బుచక్క ,రామాటేంకి శ్రీనివాస్ అను ఎనిమిది మంది,అనుమానితులను గంగారం తహసీల్దార్ బాలకిషన్ ముందు బైండోవర్ చేసికామారం కు చెందిన గడ్డి నవీన్, సిద్ధోజు మహేష్ అను ఇద్దరి పై కేసు నమోదు చేశారు ఈ సందర్భంగా,దుబ్బగూడెం,మామిడిగూడెం, గ్రామాలకు సంబంధించిన మహిళలను సమావేశ పరిచి గూడూరు ఎక్సయిజ్ సిఐ భిక్షపతి మాట్లాడుతూ,నాటు సారా,ముడి సరుకు రవాణా దారుల పై నిఘా పెంచమని నాటు సారా తయారు చేసిన అమ్మిన,చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడును అని వారికి హెచ్చరించారు ఈ దాడుల్లో పాల్గొన్నవారు,ఎక్సయిజ్ ఎస్ ఐ రాజేశ్వరి, టాస్కోర్స్ ఎస్ ఐ, ఆర్ కిరీటి,గూడూరు ఎక్సయిజ్,మహబూబాబాద్,టాస్కోర్స్ సిబ్బంది

## ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రోత్సాహం అందించడం అభినందనీయం

### మండల విద్యాశాఖ అధికారి రామ్మోహన్ రావు

నరసింహుల పేట... జూలై4 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రోత్సాహం అందించడం అభినందనీయమని మండల విద్యాశాఖ అధికారి రామ్మోహన్ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని వంతాడపల ఎంపీ యుపిఎస్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పోలీస్ కానిస్టేబుల్స్ హరిబాబు ప్రవీణ్ లింగయ్య మల్లేశం పి ఆర్ టి యు టి ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొండం సంజీవ విద్యార్థులకు కావలసిన స్కూల్ మెటీరియల్ అందించడం పట్ల వారిని అభినందించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు క్రాంతి కుమార్ ఉపాధ్యాయ బృందం మైపాల్ రెడ్డి సిఆర్పి శేషు తదితరులు పాల్గొన్నారు.



# రూ.1.50కోట్లతో బతుకమ్మ కుంట అభివృద్ధి పనులు

- జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

*జనగామ టౌన్, జూలై 4 (ప్రభాతవార్త) :* జిల్లాకేంద్రంలోని బతుకమ్మ కుంట సుందరీకరణ పనులను రూ.1.50కోట్లతో చేపట్టామని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ తెలిపారు. శుక్రవారం అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ మున్సిపాలిటీ అభివృద్ధి పనులను సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని బతుకమ్మ కుంట సుందరీ కరణ పనులను రూ.1.50కోట్లతో చేపట్టమన్నారు. బతుకమ్మ కుంట (ధర్మోనికుంట) చుట్టూ పాదచారులకు పాత్ వే నిర్మాణంతోపాటు సేదతీరేందుకు బెంచీలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఓపెన్ జిమ్, పిల్లలు



ఆడుకునే పరికరాలు, బతుకమ్మ కుంట చుట్టు గ్రిల్స్, గార్డెన్ లైటింగ్, బతుకమ్మ కుంట కట్టపై హైమాస్ లైటింగ్ ఏర్పాటు పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. ప్రస్తుతం బతుకమ్మ కుంటలో బురద మట్టి పేరుకు పోవడం వలన దుర్గంధం రావడంతో రూ.10 లక్షలతో మొత్తం మట్టిని పూడికతీత పనులు చేపట్టి తొలగించడం జరిగిందన్నారు. జనగామ బస్టాండ్ చౌరస్తాలో హనుమకొండ రోడ్డులోని డివైడర్‌లో సూర్య నమస్కారాల 12 ఆకృతులతో శిల్పాలు బతుకమ్మకుంట వద్ద సూర్యాపేట రోడ్డు కూడలిలో సీతాకోకచిలుక నమూనా శిల్పాలతో ఆర్ అండ్ బి చౌరస్తా వద్ద 12అడుగుల ఎత్తుతో నమస్కారముద్ర జనగామ జిల్లాలోని హైదరాబాదు బైపాస్ రోడ్డులో జిల్లా సుప్రసిద్ధులు వీరనారి శ్రీమతి చాకలి ఐలమ్మ, శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న, తెలంగాణ సాయుధ పోరాటయోధుడు శ్రీ దొడ్డి కొమరయ్య స్మారక చిహ్నాల ఏర్పాటుతో పాటు వాటర్ ఫౌండేషన్ ఏర్పాటు పనులు కూడా పురోగతిలో ఉన్నాయన్నారు. హనుమకొండ బైపాస్‌రోడ్ లో పట్టణానికి ఆకర్షనీయమైన ప్రవేశ ద్వారము(ఆర్చ్) ఏర్పాటు పనులు జరుగుతున్నాయన్నారు. పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దటమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు.

# ఘనంగా దొడ్డికొమురయ్య వర్ధంతి



*తరిగొప్పుల, జూలై 4 (ప్రభాతవార్త) :* వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు కామ్రేడ్ దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమాలు ఉధృతం చేస్తామని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చందునాయక్ అన్నారు. తరిగొప్పుల మండలకేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతిని మండల కన్వీనర్ పాండ్యాల అంజయ్య అధ్యక్షతన శుక్రవారం నిర్వహించాగా ముఖ్య అతిథిగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్యచందు నాయక్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం దున్నే వారికే భూమి కావాలని ఎర్రజెండా కమ్యూనిస్టుల నాయకత్వంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం జరిగిందని, ఈ పోరాటంలో తొలి అమరుడు కామ్రేడ్ దొడ్డి కొమరయ్య అమరత్వం పొందారన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరే కలేబర్ కోర్డులను వెనక్కి తీసుకోవాలని, అదేవిధంగా ఉపాధి కూలీలకు 200 రోజుల పని దినాలు కల్పించి రోజువారి కూలి వేతనం 600ఇవ్వాలని బడ్జెట్లో ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచాలని, ఆహార భద్రత చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కార్మికులు, ప్రజలు ఈనెల 9న జరుగబోయే సార్వత్రిక కార్మిక సమ్మె జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు చింతల బుచ్చయ్య, మల్లేశం ఎదునూరి నర్సయ్య, కత్తి మోహన్, రాజబోయిన శ్రీను, కూకట్ల కిష్టయ్య, రమేష్, గట్టయ్య, కుమార్, మర్రి రవి, చింతల రాజు, మహేందర్, ప్రశాంత్, బాలరాజు, అయ్యలం, రాజు, శ్రీను, పరశురాములు, వెంకటేష్, కరుణాకర్, పోశయ్య, రాకేష్, రాజు, అశోక్, కృష్ణ, అనిల్, ఉప్పలయ్య, నవీన్, లచ్చినారి, ఎల్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కొమురయ్య ఆశయాలను కొనసాగించాలి



*జనగామ టౌన్, జూలై 4 (ప్రభాతవార్త) :* తెలంగాణ రైతాంగ పోరాటంలో వెనుకబడిన తరగతుల కులాలకు అండగా నిలబడిన దొడ్డి కొమురయ్య మహోన్నత వ్యక్తి అని, ఆయన ఆశయాలను కొనసాగించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో తొలి సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి రవీందర్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ పోరాటం లో వెనుకబడిన తరగతుల కులాలకు అండగా నిలబడిన దొడ్డి కొమరయ్య మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా వెనుకబడిన తరగతుల కులాలకు ప్రాధాన్యతనిచ్చి వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నదన్నారు. వసతి గృహాలు నిర్మించి నాణ్యమైన విద్య తో పాటు భోజనాన్ని అందిస్తూ ఆర్థికంగా చేయూత అందిస్తున్నదన్నారు. వసతి గృహాలను వినియోగించుకోవాలని, విద్యార్థుల సంఖ్య వంద నమోదు కు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు కంచె రాములు, పట్టణ అధ్యక్షులు బల్దె మల్లేశం, పట్టణ కార్యదర్శి జూకంటి శ్రీశైలం, కోశాధికారి ఎండ్రు వైకుంఠం, యాదవ సంఘం పట్టణ అధ్యక్షులు కానుగంటి ముత్తయ్య, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు వేముల బాలరాజు, రజక సంఘం జిల్లా సెక్రటరీ వదునూరి మాదార్, కల్లుగీత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బల్దె వెంకట మల్లయ్య, కోపా అధ్యక్షులు కర్రె కృష్ణ, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# నీరు జీవకోటికి ప్రాణదానం

*రఘునాథపల్లి, జూలై 4 (ప్రభాతవార్త) :*



నీరు ప్రాణకోటికి జీవనాధారం అని జిల్లా విద్యాధికారి దర్శనం భోజన్న అన్నారు. శుక్రవారం వెల్ది గ్రామం మోడల్ స్కూల్‌ని జిల్లా విద్యాధికారి సందర్శించి ఇంకుడు గుంతను ప్రారంభించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ "విద్యా దదాతి వినయం", విద్యతో పాటు వినయం వినయం కూడా ప్రతి విద్యార్థి అలవర్చుకోవాలని తద్వారా జీవితంలో ఎదగడానికి అది ఉపయోగపడు తుందని తెలిపారు. ఉపాధ్యాయులకు కొన్ని సూచనలు చేశారు. పదవ తరగతిలో ఉపాధ్యాయుల బోధనను పరిశీలించారు. పాఠశాలలో ఇంకుడు గుంత ఉండాల్సిన ప్రాముఖ్యతను వివరించి, ఒక ఇంకుడు గుంతను పాఠశాల ప్రిన్సిపల్ పాలకుర్తి శ్రీధర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గణేష్ కందగట్ల, మల్లెం శ్రీధర్, కట్టా రాజు, రవి, శ్రీను, జయశ్రీ, విజయ, శశికుమారి, పార్వతి, సౌజన్య ప్రియ, పిఈటిలు రాజయ్య, వాసుదేవు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

*రఘునాథపల్లి, జూలై 4 (ప్రభాతవార్త) :*



జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బోనాసి క్రాంతికుమార్ ఆధ్వర్యంలో మండెల గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులు చెప్పిన హోమ్ వర్క్స్ క్రమంగా పాటించేందుకు వారికి సులభంగా ఉండేందుకు 91మంది విద్యార్థులకు సుమారు 5వేల విలువగల స్కూల్ డైరీస్‌ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు ద్యాగాల రాజశేఖర్, మండలయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మంగు రామకృష్ణ, జిల్లా యూత్‌కాంగ్రెస్ నాయకులు పడిగం మహేష్, గ్రామయూత్ అధ్యక్షులు ముప్పిడి లక్ష్మణ్, నాయకులు ద్యాగాలరాము, రమేష్, శోభన్‌బాబు, మస్తాన్, సంపత్, కనకయ్య, మహేందర్, పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జనగామ వార్త



# నిబద్ధతకు నిదర్శనం కొణిజేటి రోశయ్య



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :* కలెక్టర్ కార్యాలయంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ శ్రీ కొణిజేటి రోశయ్య 92వ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో రోశయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా, కర్ణాటక తమిళనాడు రాష్ట్రాలకు గవర్నర్‌గా పనిచేసి పరిపాలన దక్షుడిగా కీర్తి ప్రతిష్టలు పొందిన మహోన్నతమైన వ్యక్తి అన్నారు. ఉద్యోగులు కూడా కొణిజేటి రోశయ్యను ఆదర్శంగా తీసుకొని విధులపట్ల అంకితభావం, విధేయత చూపాలని ఎటువంటి భేషజాలకు పోకుండా తనదైన శైలిలో పనిచేస్తూ, తోటి వారిని సమన్వయం చేసుకుంటూ అందరి మన్ననలు పొందాలన్నారు. సమస్యలను సులువుగా పరిష్కరించడం ముందుండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డిఆర్ఓ, డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, కలెక్టరేట్ ఏఓ శ్రీకాంత్, జిల్లా అధికారులు కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి ఇంకుడుగుంత తప్పనిసరి

*నర్మెట, జూలై 4 (ప్రభాతవార్త) :*



ఇంటింటికి ఇంకుడు గుంత తప్పనిసరి అని, నీరే ప్రధానం జీవనాధారం అని గ్రామపంచాయతీ కార్యదర్శి కందకట్ల శ్రీధర్ అన్నారు. ప్రాణకోటి మనుగడకు నీరు ప్రధానమని ప్రతీవర్షపు నీటి చుక్కలు ఒడిసిపెట్టాలని గ్రామపంచాయతీ కార్యదర్శి కందకట్ల శ్రీధర్ అన్నారు. గ్రామపంచాయతీ ఆవరణలో శుక్రవారం ఇంకుడు గుంత నిర్మాణం చేపట్టిన అనంతరం ఆయన మాట్లాడారు. భూగర్భ జలాల పెంపుకు వర్షపు నీటిని ఇంకుడు గుంతల నిర్మాణంతో అభివృద్ధి చేసుకోవచ్చని, ఆదిశగా ప్రతిఇంటి యజమాని ఇంకుడు గుంత నిర్మాణం చేపట్టాలని కోరారు. నీటిని వృధా చేయరాదని, భూగర్భ జలాలు అడుగంటడంతో ఫ్లోరైడ్ శాతం పెరిగి ప్రజలు పలు అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో బిల్ కలెక్టర్ చిర్ర వెంకటరెడ్డి, ఎండి. ఖాజా, సిబ్బంది భాస్కర్, ఉప్పలయ్య, నాగమణి పాల్గొన్నారు.

# హైదరాబాద్‌కు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

*రఘునాథపల్లి, జూలై 4 (ప్రభాతవార్త) :*



హైదరాబాదులో జరిగే కాంగ్రెస్‌పార్టీ గ్రామ అధ్యక్షులు సమ్మేళనానికి మండలకేంద్రం నుండి మండలపార్టీ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం అన్ని గ్రామాల నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మేకల నరేందర్, గాదె మహేందర్‌రెడ్డి, మినుముల వెంకటరెడ్డి, పేర్ని రవికురుమ, మహమ్మద్ ఇబ్రహీం భాష, తోటకూర రమేష్, కడారి రవి, పర్వ సిద్దేశ్, కొల్లిపాక మల్లేష్, మండలంలో అన్ని గ్రామపార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పల్లాను పరామర్శించిన నాయకులు

*రఘునాథపల్లి, జూలై 4 (ప్రభాతవార్త) :* ఇటీవల శస్త్రచికిత్స అనంతరం ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని ఇక్కడ బిఆర్ఎస్ నాయకులుకలిసి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వై.కుమార్‌గౌడ్, ముసిపట్ల విజయ్, మండల నాయకులు చింతల బాలకృష్ణ, యెద్ల బాలరాజు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో ఉద్యమించాలి

**-సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు**

*నర్సంపేట, జూలై 4, ప్రభాతవార్త*

భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం అలుపెరుగని పోరాటం చేసిన దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో ఉద్యమించాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు ఈసంపెల్లి బాబు అన్నారు. శుక్రవారం 59వ వర్ధంతి సిపిఎం నర్సంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి అగ్గి రాజేసిన యోదుడని, తెలంగాణ ఉద్యమ పోరాటంలో దొడ్డి కొమురయ్య పాత్ర కీలకమని, దొరల పెత్తందారి వ్యవస్థకు, అరాచకులకు వ్యతిరేకంగా ఉద్యమించడాన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోరబోయిన కుమారస్వామి, పరికి మధూకర్, పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీదర్, మండల, పట్టణ నాయకులు బుర్రి అంజనేయులు, పుచ్చకాయల నర్సింహారెడ్డి, నాయకులు లక్క రాజు, తోటకూరి రాజేష్, కందికొండ సంతోష్, వీరన్న, ప్రశాంత్, నర్సింహా, రాములు, తదితరులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తలకు 18వేల కనీస వేతనం ఇవ్వాలి

*నర్సంపేట, జూలై 4, ప్రభాతవార్త*



ఆశా కార్యకర్తలకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని బిఆర్‌టియు వరంగల్ అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం తెలంగాణ గ్రామీణ ఆశా కార్యకర్తలు సంఘం, జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డీఎంఅండ్‌హెచ్‌వో సాంబశివరావుకి సమ్మె నోటిసు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలా రాస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఆశా కార్యకర్తలకు 18వేల రూపాయల వేతనం ఇవ్వాలని, గత రెండు సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్న లెప్రసీ, పల్స్‌పోలియో డబ్బులు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని జబాబ్ చార్ట్ ప్రకారమే ఆశా వర్కర్లతో పనులు చేపించాలని, ప్రతి సబ్ సెంటర్ ముందు జాబ్ చాట్‌ను డిస్పే పెట్టాలని డిమాండ్ చేశారు. బాషా కార్యకర్లతో పారితోషకము లేని అనేక పనులను చూపిస్తున్నారని పారితోషికములు లేని పనులు మేము చేయమని ఆశలు ప్రశ్నిస్తే కొద్ది మంది అఇకారులు ఆశాలను బెదిరింపులు చేస్తున్నారని అలాంటి వారిపైన అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశాల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కల్వల లలిత, జిల్లా కార్యదర్శి జి.సంధ్య, జిల్లా నాయకులు అనిత, షామా, రమా, సరిత తదితరులు పాల్గొన్నారు.

## ఔట్సోర్సింగ్ ఉద్యోగి కుటుంబానికి డిటిఎఫ్ చేయూత

*నర్సంపేట, జూలై 4, ప్రభాతవార్త*

నర్సంపేట విద్య వనరుల కేంద్రం(ఎమ్మార్సీ)లో అవుట్ సోర్సిర్ ఉద్యోగి కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న ఎం.శ్రావణ్‌కుమార్ తండ్రి కుమారస్వామి రిటైర్డ్ అటేండర్ ఇటీవల గుండెపోటుతో అకాల మృతిచెందగా నర్సంపేట మండల డెమోక్రటిక్ టీచర్ప్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మృతి చెందిన కుమారస్వామి చిత్రపటానికి శుక్రవారం నివాళ్లర్పించారు. వారి కుటుంబానికి డిటిఎఫ్ నర్సంపేట మండల శాఖ తరుపున 13500 ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మండల విద్యాధికారి కొర్ర సారయ్య, డిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు దార్ల రవీందర్, రాష్ట్ర కౌన్సిలర్ కూనమల్ల కొమ్మాలు, మండల అధ్యక్షులు ఎస్‌కె సర్దార్, మండల ప్రధాన కార్యదర్శి కొర్ర రమేషన, సీనియర్ సభ్యులు నందగోపాల్, పాలడుగుల రాజేందర్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



## సామాజిక న్యాయబేరి సభకు దొంతి ఆధ్వర్యంలో కదిలిన కాంగ్రెస్ దండు

*నర్సంపేట, జూలై 4, ప్రభాతవార్త*



హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో శుక్రవారం జరిగిన సామాజిక న్యాయ సమరబేరి సభకు స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు, అధిక సంఖ్యలో తరలివెళ్లారు. నియోజకవర్గంలోని గ్రామ పార్టీ అధ్యక్షులు ముఖ్య నాయకులు, మండల బాధ్యులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, పిసిసి మెంబర్లు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో వాహనాలలో తరలి వెళ్లిన భారీ కాన్వాయి జిల్లా సరిహద్దు పెద్ద పెండ్యాల వద్దకు చేరుకున్నారు. అక్కడ ఎమ్మెల్యే మాధవరెడ్డి జెండా ఊపి కాన్వాయిని తరలించారు. వందలాది కార్యకర్తలతో మాధవరెడ్డి కొద్ది దూరం కాలి నడకన ప్రయాణం చేశారు. అనంతరం వాహనాలలో హైదరాబాద్‌కు తరలివెళ్లారు. పిసిసి సభ్యులు పెండెం రామానంద్, రంజిత్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో నాయకులంతా తరలివెళ్లారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ సమాజంలో ప్రజలకు సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి విస్తృతంగా ప్రచారం చేయాలని రాభోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గణ విజయం సాధించాలన్నారు.

## ఫర్టిలైజర్ షాపులు ప్రభుత్వ నిబంధనలను అనుసరించాలి

*ఖానాపురం, జూలై 4, ప్రభాతవార్త*



ఫర్టిలైజర్ షాపులు ఎరువులు, విత్తనాలు, పురుగు మందులను ప్రభుత్వం నిబంధనలను అనుసరిస్తూ అమ్మాలని ఎస్ఐ రఘుపతి అన్నారు. శుక్రవారం మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ మండలంలోని పలు విత్తన, ఎరువుల మరియు పురుగుమందుల షాపులను ఖచ్చితంగా అమ్మకపు బిల్లు ఇవ్వాలని సర్టిఫైడ్ కంపెనీల నుండి ఆదీకృత డిస్ట్రిబ్యూటర్ల వద్ద నుండి మాత్రమే ఇన్వాయిసులతో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు కొనుగోలు చేసి నాణ్యమైన ఉత్పత్తులను మాత్రమే రైతులకు బిల్లుతో అందజేయాలని తెలిపారు. గడువు మీరిన ఉత్పత్తులు ఎప్పటికప్పుడు సరిచూసుకుంటూ, కంపెనీలకు వెను వెంటనే రిటర్న్ చేయవలెనని, ఎట్టి పరిస్థితుల్లో రైతులకు అమ్మరాదని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.

## నర్సంపేట వార్త

## విద్యార్థులకు బెల్టులు, బ్యాడ్జిలు, టైలు వితరణ

*నర్సంపేట, జూలై 4, ప్రభాతవార్త*




పట్టణంలోని జడ్పిహెచ్‌ఎస్‌లో గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు విద్యార్థులకు టై, బెల్టు, బ్యాడ్జీలు అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, ఉపాధ్యాయులు ఏ.శంకరయ్య, కే.తిరుపతి, పీ.ఝాన్సీ, ఎం.రామకృష్ణ, వీ.రాజేష్, ఆర్.సురేందర్, ఎల్.కల్పన, వీ.మానస తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయ కాలనీలో కనీస వసతులు కల్పించాలి

*నర్సంపేట, జూలై 4, ప్రభాతవార్త*



కనీస సౌకర్యాలు లేక నానా ఇబ్బందులు పడుతున్న మార్కండేయ కాలనిని అధికారులు పట్టించుకోవాలని కాలనీ అధ్యక్షులు పెండెం శివానంద్ అన్నారు. శుక్రవారం 2 వార్డు పరిధిలోని మార్కండేయ కాలనీ వాసులు వర్షం పడితే చాలు బురద గుంటలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు, 200కు పైగా కుటుంబాలు నివాసం ఉంటున్న మార్కండేయ కాలనీలో డ్రైనేజీ, రోడ్ల వ్యవస్థ లేక కాలనీ వాసులు అవస్థలు పడుతున్నారని, గతంలో కాలనీ గురించి అధికారులతో ఎన్ని సార్లు మొరపెట్టుకున్న పట్టించుకోలేదన్నారు. వర్షాకాలం వస్తే చాలు గుంతలలో నీరు చేరి డెంగ్యూ, మలేరియా లాంటి రోగాల భారిన పడుతున్నారన్నారు. వాహనదారులు కాలనీలో వాహనాలు నడపాలంటే తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని అన్నారు. గతంలో అధికారులకు ఎన్ని సార్లు చెప్పిఆన మరమ్మత్తులు చేస్తామంటూ దాటవేస్తున్నారని అన్నారు. ఇకనైనా మున్సిపాలిటీ సిబ్బంది పట్టించుకోవాలని, సమస్యలను పరిష్కరించాలని మార్కండేయ కాలనీ వాసుల తరుపున కోరారు.

## మల్లంపల్లి హైస్కూల్‌లో ఉచిత వైద్య శిబిరం

*దుగ్గొండి, జూలై 4, ప్రభాతవార్త*



ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాదులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డా.భరత్‌కుమార్ అన్నారు. మండలంలోని మల్లంపల్లి హైస్కూల్‌లో పల్లె దావఖాన ఆధ్వర్యంలో 130మందికి అన్ని రకాల వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. దోమలు రాకుండా దోమ తెరలు వాడాలన్నారు. మన ఇంటి చుట్టు గుంతలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. దోమలు రాకుండా దోమతెరలు వాడాలన్నారు. కాచివడపోసిన నీరు త్రాగాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు భద్రమ్మ, ఉపాధ్యాయులు రావుల దేవేందర్, రఘునందన్, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్, ఏఎన్‌ఎం కోమల తదితరులు పాల్గొన్నారు.

# నేలరాలిన తొలి అమరుడు దొడ్డి కొమరయ్య

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**ఘనంగా దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి వేడుకలు...**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి వేడుకల్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. బీసీ సామాజిక ఉద్యమ నాయకుడు దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి సందర్భంగా గురువారం ఐడిఓసి కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటంలో నేల రాలిన తొలి అమరుడని తెలిపారు. నిజాం నిరంకుశ పాలన నుంచి ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీల్చేందుకు ఆత్మ గౌరవ పతాకాన్ని ఎగుర వేసేందుకు తన ప్రాణాలు ఫణంగా పెట్టిన గొప్ప యోధుడు కొమురయ్య అని, ఆయన చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. దొడ్డి కొమురయ్య బహుజన హక్కుల కోసం పోరాడిన మహానాయకుడని, బీసీల సామాజిక, రాజకీయ అభివృద్ధికి ఆయన పోరాటం నిర్దేశకంగా నిలిచిందన్నారు. ఆవిర్భావం నుండి ఆత్మత్యాగం వరకు ప్రతి ఘట్టం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం అధికారికంగా వర్ధంతి ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పదాల అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, బీసీ సంక్షేమ అధికారి. క్రాంతి కిరణ్, ఆర్డిఓ రవి, ఇతర శాఖల అధికారులు, బీసీ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## సమ్మెపై డిఇఓ కి వినతి పత్రం

భూపాలపల్లి, జూలై 04, ప్రభాతవార్త



ఈ నెల 9న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొరిమి సుగుణ పిలుపునిచ్చారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో డీఈవో కార్యాలయంలో ఈ నెల 9న జరిగే సమ్మె సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొంటున్నారని కోరుతూ ఒకరోజు అదనపు ఏర్పాటు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రాజేందర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సుగుణ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా జరిగే సమ్మెలో మధ్యాహ్న భోజన కార్మికులు జిల్లావ్యాప్తంగా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు ఎన్ మల్లమ్మ,ఎం ఈశ్వరమ్మ, పి పద్మ, ఎన్ స్వర్ణలత, కే సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## సమరభేరి సభకు తరలిన కాంగ్రెస్ మండల నాయకులు

టేకుమట్ల జూలై 4 ప్రభాత వార్త:



దేశంలోనే తొలిసారిగా గ్రామ శాఖ అధ్యక్షులతో. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఏర్పాటుచేసిన సమావేశానికి టేకుమట్ల మండలం నుండి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, మండల నాయకులు సమరభేరి సభకు భారీగా తరలి వెళ్ళినారు. ఈ సందర్భంగా టేకుమట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ మాట్లాడుతూ. ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు, డిసిసి అధ్యక్షులు ఐత ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు మండలం కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో. బస్సు లో బయలుదేరిన టేకుమట్ల మండల గ్రామ శాఖ అధ్యక్షులు. మండల జిల్లా నాయకులు. అనుబంధ సంఘాల అధ్యక్షులు బయలుదేరినారు. ఈ చారిత్రాత్మక సమావేశానికి తెలంగాణ రాష్ట్రాన్ని ఎంపిక చేసినందుకు ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ఖర్గే సందేశాన్ని ప్రజలకు చేరవేసేందుకు సమిష్టిగా కృషి చేయాలని కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులకు పిలుపునిచ్చారు. ప్రజాపాలన. ప్రజాప్రభుత్వం తెలంగాణ సంక్షేమపథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లి. రానున్న స్థానిక సంస్థల్లో అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడానికి ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సైనికుడడిలా అహర్నిశలు పార్టీ శ్రేయస్సు కోసం పనిచేయాలని కోటగిరి సతీష్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు. మండల. జిల్లా నాయకులు సభకు తరలి వెళ్లారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన పంచాయతీ ఎంప్లాయిస్ అసోసియేషన్

చిట్యాల, జూలై 4 ప్రభాతవార్త :



మండలంలోని కైలాపూర్ గ్రామానికి చెందిన పంప్ ఆపరేటర్ సకినాల రవీందర్ కుమారుడు కుమారస్వామి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులను పంచాయతీ ఎంప్లాయిస్ యునైటెడ్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు శ్రీకాంత్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ, మండల అధ్యక్షుడు అంకం సదానందం , కమిటీ సభ్యులు శుక్రవారం కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. అనంతరం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి పెండ్లి యుగేందర్, బానోత్ రాకేష్, బొజ్జపల్లి రాజయ్య, తమ్మయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కరోజు సమ్మెతో కేంద్రానికి గుణపాఠం చెప్పాలి

భూపాలపల్లి, జూలై 04, ప్రభాతవార్త



ఈనెల 9న జరిగే ఒక్కరోజు టోకెన్ సమ్మెతో కేంద్ర ప్రభుత్వానికి కార్మిక సత్తా చాటి తగిన గుణపాఠం చెప్పాలని సింగరేణి కార్మిక సంఘాల జేఏసీ నాయకులుకొరిమి రాజ్ కుమార్, పసునూటి రాజేందర్, కంపేటి రాజయ్య, బడి తల సమ్మయ్య అన్నారు. శుక్రవారంభూపాలపల్లి ఏరియా కేటీకే వన్1 ఇంక్లైన్ గని వద్ద సింగరేణి లో ఫిట్ సెక్రటరీ ఏ సదయ్య అధ్యక్షతన కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ద్వార (గేట్ మీటింగ్) సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పాల్గొని మాట్లాడుతూ..అనేక త్యాగాలతో సాధించిన కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తుల కుట్రలో భాగంగా 4 కోడ్స్ తీసుకువచ్చిందని, మోడీ ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత, 29 కార్మిక చట్టాలను 4 కార్మిక కోడ్స్ గా మార్చి పార్లమెంటులో బిల్లు చేసి ఆమోదించి కార్మిక హక్కులను కాల రాసిందని వారు మండి పడ్డారు. కార్మికులకు నష్టాన్ని చేసే నాలుగు నల్ల కోడ్ లను రద్దు చేయాలని కోరుతూ సింగరేణి హక్కుల రక్షణకై 9న జరిగే సార్వత్రిక సమ్మెలో ప్రతి ఒక్క కార్మికుడు పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని కార్మిక సంఘాల జేఏసీ నాయకులు కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కార్మిక సంఘాల జేఏసీ నాయకులు మోట పలుకుల రమేష్, జోగబుచ్చయ్య, మధుకర్ రెడ్డి, సహాయ కార్యదర్శి జి శ్రీనివాస్, నూకల చంద్రమోళి, హైమద్ ఖాన్, గూడె ఐలయ్య, దేవ, సదానందం కార్మికులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు

చిట్యాల, జూలై 4 ప్రభాతవార్త:



నైజాం నిరంకుశ పాలనపై మడున తిప్పని పోరాటాలు చేస్తూ అసువులు బాసిన దొడ్డి కొమురయ్య 79 వ వర్ధంతి వేడుకలను గొర్ల, మేకల పెంపకం దారుల సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు చేపూరి ఓదెల్ యాదవ్, మండల అధ్యక్షుడు మర్రి నరేష్ యాదవ్ లు హాజరై మాట్లాడారు . నైజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, తెలంగాణ ప్రాంత ప్రజల భూమి కోసం, భు క్తి కోసం, అవిరాల పోరాటం సలిపిన మహాయోధుడు దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం దొడ్డి కొమురయ్య వర్ధంతి, జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఆయన ఆశయాలను తెలంగాణ ప్రాంత ప్రజలు, యువత కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్య క్రమంలో జిల్లా, మండల నాయకులు కంచు కుమార్, మర్రి వెంకటేష్, రమేష్, ఉమ్మన వేణి రాజు, కట్టె కోళ్ల శశి కుమార్ పాల్గొన్నారు.

## రోశయ్య సేవలు మరువలేనివి

భూపాలపల్లి, జూలై 04, ప్రభాతవార్త

భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో నిర్వహించినటువంటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి మరియు తమిళనాడు !! కర్నాటక మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య జయంతి వేడుకల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథి గా విచ్చేసి ముందుగా చిత్రపటానికి పూలమాలవేసి వారికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జి.యం మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య గుంటూరు జిల్లా వేమూరులో జన్మించారు, తండ్రి కిలారి కోటేశ్వరరావు గుంటూరు మిర్చి మార్కెట్ యార్డ్ కౌన్సిలర్ మరియు ఛైర్మన్‌గా పనిచేశారు. రోశయ్య గుంటూరు హిందూ కళాశాల మరియు ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి వాణిజ్య శాస్త్రంలో పట్టభద్రుడయ్యాడు. ఆయన రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుండి వచ్చారని, తన తండ్రి రాజకీయాల్లో ఉన్నందున, రోశయ్య కూడా రాజకీయాల్లోకి ప్రవేశించారు. కొణిజేటి రోశయ్య గారు 1968లో మొదటిసారిగా మరియు 1974, 1980 లలో శాసనమండలి సభ్యునిగా ఎన్నికయ్యారు. ఆయన 2009, సెప్టెంబరు 3 నుండి 2010, నవంబరు 24 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేశారు అలాగే ఆర్థిక మంత్రిగా అనేక సంవత్సరాలు పనిచేశారు. 200910 బడ్జెటుతో కలిపి మొత్తం 15 సార్లు రాష్ట్ర బడ్జెటును ప్రవేశపెట్టారు. కొణిజేటి రోశయ్య తెలుగు రాజకీయ నాయకులు మరియు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల గవర్నరుగా కూడా పని చేశారు అని అన్నారు. తరువాత రాజకీయాలకు వదిలేసి ఒక సామాన్య వ్యక్తి గా జీవించారు అని 88 సం,, లో ఉదయం పుట ఒక్కసారిగా బి.పి పడిపోవడం తో రోశయ్యని ఆసుపత్రికి తీసుకువెళ్ళే మార్గమధ్యలో ఆయన తుదిశ్వాస విడవడం చాలభాదకరం అని అన్నారు .ఈ కార్యక్రమంలో ఏజీఎం ఎం.ఎర్రన్న , ఏజీఎం ఎస్ జోతి ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ పోషమల్లు , ఏజీఎం సివిల్ రవి కుమార్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, ఫైనాన్స్ మేనేజర్ సురేఖ, ఐటీ మేనేజర్ రజిని, ఏరియా సర్వే అధికారి సైలెంద్ర కుమార్, ఏరియా సెక్యూరిటీ అధికారి మురళీమోహన్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# సీతారామ ప్రాజెక్ట్ డిజైన్ మార్చి

## -పాలేరుకు నీరు తరలించడం దుర్మార్గమైన చర్య

## -మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియనాయక్



బయ్యారం,జూలై4,ప్రభాతవార్త:

బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో సీతారామ ప్రాజెక్ట్ నుండి ఇల్లందు నియోజకవర్గానికి నీరు అందించేందుకు డిపిఆర్ తయారుచేసి రూ.3200కోట్ల నిధులు కేటాయించామని దాన్ని పరిగణలోకి తీసుకోకుండా డిజైన్ మార్చి పాలేరుకు నీరు తరలించడంపై ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియానాయక్ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై మండిపడ్డారు. శుక్రవారం బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు తాత గణేష్ ఆధ్వర్యంలో బయ్యారం బస్టాండ్ సెంటర్ నుండి నాయకులు, కార్యకర్తలు తహాశీల్దారు కార్యాలయం వరకు ర్యాలీగా బయలుదేరి కార్యాలయం ఎదుట ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేస్తుందని, బిఆర్ఎస్ పాలనలో 600మందికి ఇండ్ల పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ పాలనలో మండలంలోని నర్సా తండా, తీత్రితండాలోని అర్హులైన ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించలేదన్నారు. బయ్యారం పెద్దచెరువుకు దుమ్ముగూడెం ప్రాజెక్టు నుండి నీరు తెస్తామని చోటామోటా నాయకులు ప్రగల్భాలు పలుకుతున్నారని, ఉమ్మడి ఖమ్మం జిల్లా సీతారామ ప్రాజెక్టు మన కళ్ల ముందే నీటిని తరలిస్తూ ఇల్లందు నియోజకవర్గాన్ని ఏడారిగా చేయాలని చూస్తున్నారని దీనిపై స్థానిక ఎమ్మెల్యే నోరుమెదపడంలేదని మండిపడ్డారు. మున్నేరు ప్రాజెక్టు డ్యాంకు 160కోట్లు కేటాయించి నిర్మాణాలు చేయాలని, మంత్రి పొంగులేటి నీటిని పాలేరుకు తరలించాలని చూస్తున్నారని ఇక్కడి రైతులు ఎమైనా పోయినా పర్వాలేదా అని గత డీపిఆర్‌కు నిధులు మంజూరు చేయాలని లేనియెడల దశలవారీగా రైతులతో కలసి పెద్దఎత్తున ఉద్యమిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామిలు క్షేత్రస్థాయిలో అమలు కాలేదని, పంచాయతీల పాలన పడకేసిందని, రాబోయే ఎన్నికల్లో గెలుపు కోసం రెండుసార్లు రైతుబంధు ఎగ్గొట్టి మూడవసారి రైతుబంధు వేశారని ఆరోపించారు. అనంతరం పలు సమస్యలపై మాజీ జెడ్పిచైర్‌పర్సన్ ఆంగోతు బిందు, మాజీ ఎమ్మెల్యే హరిప్రియానాయక్ తహాశీల్దారు నాగరాజుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం గంధంపల్లిలో బిగ్‌టీవి రిపోర్టర్ నర్సింహారావును పరామర్శించి ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, లక్ష్మణ్‌నాయక్, మురళీకృష్ణ, ఐలయ్య, సంపత్‌యాదవ్, భద్రయ్య, ఉదయ్, చంద్రమౌళి, సింగారం శ్రీను, గంగుల సత్యనారాయణ, జర్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ సాయుధ పోరాట యెధుడు దొడ్డి కొమురయ్య

### -సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య

బయ్యారం,జూలై4,ప్రభాతవార్త:



తెలంగాణ సాయుధ పోరాట యెధుడు దొడ్డి కొమురయ్య అని సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. శుక్రవారం దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతిని పురస్కరించుకొని బయ్యారం గాంధీసెంటర్‌లో అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం చారిత్రాత్మకమని, నైజాం రజాకార్ల భూస్వాములకు వ్యతిరేకంగా భూసమస్యల పరిష్కారం కోసం ప్రజలందరూ ఆయుధాలు చేతబట్టి దళాలుగా ఏర్పాడి తిరుబాటు చేశారన్నారు. వరంగల్ జిల్లా కడవెండి గ్రామంలో భూస్వామ్య దోపిడి, కౌలు సమస్య, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా జరిగిన భారీ ర్యాలీ సందర్భంగా భూస్వాములు ఆ ర్యాలీపై కాల్పులు జరుపగా దొడ్డి కొమురయ్య వీరమరణం చెందారన్నారు. బయ్యారం ప్రాంతంలో బండ్లకుంట గ్రామంలో రజాకారులు, భారత సైన్యం కలసి దామినేని వెంకటేశ్వరరావు, కంచర బుచ్చిమల్లు, కంబాల చంద్రయ్య అనేకమందిని కాల్చి చంపారని వారి అమరత్వం వృదా కాదన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో అమరులైన అమరవీరులను త్యాగాలను నెమరువేసుకుంటూ జరిగే ఉద్యమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. రామగిరి బిక్షం, తుడుం వీరభద్రం, ఏపూరి వీరభద్రం, నేతకాని రాకేష్, యాకుబ్‌పాషా, నాగేశ్వరరావు, సంఘయ్య, ఐలయ్య, రమేష్, మురళి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## హైద్రాబాద్‌కు తరలివెళ్లిన గార్ల కాంగ్రెస్ నాయకులు

గార్ల,జూలై4,ప్రభాతవార్త:



హైద్రాబాద్‌లోని ఎల్.బి స్టేడియంలో జరిగే భారీ బహిరంగ సభకు శుక్రవారం గార్ల మండల కాంగ్రెస్ నాయకులు బస్సులో బయలుదేరారు. ఈ సందర్భంగా హైద్రాబాద్‌కు వెళ్తున్న బస్సును మండలపార్టీ అధ్యక్షుడు దనియాకుల రామారావు జెండా ఊపి ప్రారంభించారు. బహిరంగ సభకు వెళ్లిన వారిలో మాజీ మార్కెట్ చైర్మన్ భూక్య నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు పళ్ల నర్సయ్య, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూక్య అశోక్, వెంకన్న, యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు రాజీవ్‌నాయుడు, జిల్లా నాయకులు యాకుబ్‌పాషా, శ్రీను, బన్సిలాల్, నాగేశ్వరరావు, సురేష్, రాంసింగ్, నయీం, కుమార్, వీరస్వామి, వెంకన్న, సాయి, బాబురావు, రావోజి, శ్రీకాంత్, రామారవు, జనార్ధన్, మధర్, భాస్కర్, సర్వేష్ తదితరులు ఉన్నారు.

## మానుకోట జిల్లా పోలీస్‌లకు 16పతకాలు

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:



భద్రాద్రి జోన్ పరిధిలో జరిగిన పోలీస్ డ్యూటీ మీట్‌లో మహబూబాబాద్ జిల్లా పోలీసులకు 4బంగారు, 8రజత, 3కాంస్య పతకాలు లభించాయి. మొత్తం 16పతకాలను జిల్లా పోలీసులు సాదించారు. బాంబ్‌స్క్వాడ్ విభాగంలో పిసి రామయ్యకు(గోల్డ్-1, సిల్వర్-1), అశోక్ పిసి(గోల్డ్-1,సిల్వర్-1), పిసి వి.మహేష్ (గోల్డ్-1,సిల్వర్-1, పిసి ఏ.మహేష్(సిల్వర్1), పిసి రాములు (గోల్డ్-1), వీడియోగ్రాఫర్ విభాగంలో పిసి కుషాల్‌కుమార్ (సిల్వర్-1), అబ్జర్వేషన్ విభాగంలో పిసి మధు(సిల్వర్-1), ఫింగర్‌ప్రింట్ ఎస్సై ప్రవీణ్(కాంస్యం-1), పోలీస్ పోర్ట్రైట్ పిసి మధు(సిల్వర్1), కంప్యూటర్ అవేర్నెస్ పిసి సుమన్(సిల్వర్1), అబ్దుల్ కధీర్(గోల్డ్, బ్రంజ్) పతకాలు సాదించారు. మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ ఆదేశాలమేరకు జిల్లా నుండి నోడల్ ఆఫీసర్‌గా డిఎస్పి శ్రీనివాస్, కోచ్‌గా బీడి టిం పిసి అంజయ్య టీం సభ్యులకు ప్రొత్సహాన్ని అందించారు. ఈ పతకాలను వరంగల్ కమిషనరేట్‌లో రాణి రుద్రమాదేవి హాల్ నందు వరంగల్ సిపి సన్‌ప్రీత్‌సింగ్ అందజేశారు.

## తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య

చిన్నగూడూరు,జూలై4,ప్రభాతవార్త:

తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని, అతను తెలంగాణ సాయుధ పోరాటానికి ఊపిరి పోశారని గొర్రెలు,మేకల పెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్షుడు పయ్యావుల మల్లయ్య అన్నారు. దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం మండలకేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం నడుం బిగించి తెలంగాణ సాయుధ పోరాటంలో వీరమరణం పొందిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని అన్నారు. దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తిని నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సంఘం మండల అధ్యక్షులు సూరబోయిన బిక్షపతి, రమేష్, మల్లయ్య, ఉపేందర్, లింగరాజు, లింగయ్య, వెంకన్న, మల్లయ్య, ఐలయ్య, కొమురయ్య, లక్ష్మి నర్సయ్య, నాగన్న, మహేష్, రాకేష్, అశోక్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పూరీ జగన్నాథ్ రథయాత్రను విజయవంతం చేయాలి

గార్ల,జూలై4,ప్రభాతవార్త:

శ్రీశ్రీశ్రీ పూరీ జగన్నాథ్ స్వామి రథయాత్ర ఈ నెల 5న శ్రీ కోదండరామస్వామి ఆలయం పుట్టకోట బజార్ నుండి యాత్ర ప్రారంభమవుతుందని ఈ రథయాత్రను విజయవంతం చేయాలని రాంభద్రయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రథయాత్ర అనంతరం పూరీజగన్నాథస్వామి బలభద్రస్వామి, సుబద్ర మాయి దివ్య దర్శనం, మహామంగళహారతి అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహిస్తామన్నారు. గార్ల మండల ప్రజలందరు ఎంతో విశిష్టత కలిగిన పూరీ జగన్నాథస్వామి రథయాత్రలో పాల్గొని జగన్నాథుని కటాక్షం పొందాలని ఓబిలిశెట్టి విజయలక్ష్మి కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్, రాజు, కమల్, అనిల్, ఉపేందర్‌రెడ్డి, రాకేష్, మణికంఠ, రమేష్‌లు పాల్గొన్నారు.

## అన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మహబూబాబాద్ టౌన్,జూలై4,ప్రభాతవార్త:


ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మహబూబాబాద్ పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ మహబూబాబాద్ ప్రాంతానికి చెందిన ఒక వ్యక్తిని కొంతమంది అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి మీ ఆధార్‌కార్డుతో ఇతరులు సిమ్ తీసుకొని హ్యూమన్ ట్రాఫికింగ్ చేస్తున్నారని బెదిరించి రూ.7.70లక్షలు తమ ఖాతాలో ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నారని అన్నారు. ఎవరైనా ఆన్‌లైన్‌లో అరెస్ట్, ఇతర మాటలు చెబుతూ భయపెడితే భయపడకుండా తమ ఉగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్‌కు వెళ్లి సంప్రదించాలని సూచించారు.

## మాజీ ముఖ్యమంత్రి రోశయ్య సేవలు అద్భుతం

### -బయ్యారం తహాశీల్దారు నాగరాజు

బయ్యారం,జూలై4,ప్రభాతవార్త:

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రిగా, గవర్నర్‌గా, ప్రజా ప్రతినిధిగా కొణిజేటి రోశయ్య విశేష సేవలందించారని బయ్యారం తహాశీల్దారు నాగరాజు అన్నారు. శుక్రవారం రోశయ్య జయంతిని పురస్కరించుకొని తహాశీల్దారు కార్యాలయంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం తహాశీల్దారు మాట్లాడుతూ కొణజేటి రోశయ్య రాష్ట్ర ముఖ్యమంత్రి,గా ఇతర రాష్ట్రాలకు గవర్నర్‌గా సేవలందించారని, రోశయ్య రాజకీయ జీవితమంతా ప్రజల సంక్షేమం, నిస్వార్ధ సేవకే అంకితమైందని ఆయన సేవలను గుర్తుచేశారు. ఆచరణలో సాధారణత, పరిపాలనలో ప్రతిభ ఆయన ప్రత్యేకత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి

తొర్రూరు జులై 04 ప్రభాత వార్త

తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు, తెలంగాణ భగత్ సింగ్ దొడ్డి కొమురయ్య ఆశయ సాధన కోసం సబ్బండ వర్గాల ప్రజలు కృషి చేయాలని, దొడ్డి కొమురయ్య ఉద్యమస్ఫూర్తితో గొల్ల కురుమ యువత తమ హక్కుల సాధనకై ఉద్యమాలకు సిద్ధం కావాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం (జి.ఎం.పి.ఎస్) జిల్లా ఉపాధ్యక్షులు, రాష్ట్ర కమిటీ సభ్యులు కొమ్మనబోయిన యాకయ్య, సంఘం సీనియర్ నాయకులు బొమ్మనబోయిన వెంకన్న లు పిలుపునిచ్చారు. శుక్రవారం దొడ్డి కొమరయ్య 79 వ వర్ధంతి సందర్భంగా గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం తొర్రూరు మండల అధ్యక్షులు ఎద్దు ఐలయ్య ఆధ్వర్యంలో స్థానిక పట్టణ కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలవేసి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ కొమరయ్య అమరత్వం తెలంగాణ సాయుధ పోరాటానికి మరింత ఉద్యమాన్ని రగిలించిందని... తెలంగాణ సాయుధ పోరాటంలో ఓ గొల్ల కురుమ యువ నాయకుడు దొడ్డి కొమరయ్య ముందు నడిచి అమరత్వం పొందడం మన గొల్ల కురుమల అందరికీ గర్వకారణమని... వారి బాటలో పయనిస్తూ వారి ఆశయ సాధన కోసం కృషి చేస్తూ దొడ్డి కొమురయ్య ఉద్యమ స్ఫూర్తితో తమ హక్కులను సాధించుకోవాలని అన్నారు..... ఈ కార్యక్రమంలో గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా నాయకులు పోసాని సంతోష్ యాదవ్, నూకల హరీష్, జీఎంపిఎస్ తొర్రూరు మండల కార్యదర్శి మద్దెల రాజు, ఉపాధ్యక్షులు సర్వి నగరాజు, ఎర్రం రాజు, సహాయ కార్యదర్శి పెద్దబోయిన కుమార్, గిరిజన సంఘం నాయకులు భీమా నాయక్, బహుజన సామాజిక కార్యకర్త మాలోత్ సురేష్ బాబు, ఎస్సీ సామాజిక కార్యకర్త, జర్నలిస్టు వెల్తూరి పూర్ణచందర్, రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి, జర్నలిస్టు పున్నం సారయ్య, ముదిరాజ్ సంఘం నాయకులు కొండ వెంకన్న, వృత్తి ప్రజా, కుల గొల్ల కురుమ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు వార్త

## ఘనంగా దొడ్డి కొమురయ్య వర్ధంతి

ఇనుగుర్తి ప్రభాతవార్త జూలై 4



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు గొల్ల కురుమల ముద్దు బిడ్డ దొడ్డి కొమురయ్య 79 వ వర్ధంతి మండలంలోని చిన్న ముప్పారం గ్రామంలో యంగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో వారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో జి ఎం పి ఎస్ మండల అధ్యక్షులు చిన్నాల కట్టమల్లు,యంగ్ స్టార్ యూత్ అధ్యక్షుడు కల్ల అనిల్ , నర్ర ఉమేష్ చంద్ర సుధాకర్ , రాజు, అశోక్ , ఉమేష్, నరేష్ యాకన్న, హరీష్, ఉపకర్, అనిల్, ఉమేష్, అనిల్, వెంకన్న ఐలయ్య, వెంకటయ్య, అనిల్, మల్లయ్య పాల్గొన్నారు

### పాఠశాల ప్రాంగణంలో

# శ్రమదానం చేయిస్తున్న పిల్లల తల్లిదండ్రులు

**ప్రభుత్వం పాఠశాలల పట్ల**

**తల్లిదండ్రుల ఉదారత**

నల్లబెల్లి, జులై 4, ప్రభాతవార్త

తమ పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యాభ్యాసం చేస్తున్నారని ఆ పాఠశాల ప్రాంగణం బురదమయం కావడంతో విద్యార్థుల తల్లిదండ్రులు తమ సొంత ఖర్చులతో శ్రమదానంతో పాటు మొరం పోయించి చదును చేయించి తమ ఉదారతను చాటుకున్న సంఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నందిగామ గ్రామంలో చోటు చేసుకుంది. నందిగామ ప్రభుత్వ సెకండరి పాఠశాల ప్రాంగణంలోని ఇటీవల కురిసిన వర్షాలకు బురదమయం కావడంతో విద్యార్థులు ఉపాధ్యాయులు ఇబ్బందులను ఎదుర్కొంటున్న సంఘటనను చూసి చలించిన విద్యార్థుల తల్లిదండ్రులు సామూహికంగా సమావేశం ఏర్పాటు చేసుకొని మన పాఠశాలలోని సమస్యను మనమే పరిష్కరించుకుందామనే నినాదంతో ముందుకు కదిలి వారి సొంత ఖర్చులతో బురదమయంగా ఉన్న ప్రాంతంలో మొరం పోయించి పూలమొక్కలకు మట్టి సమకూర్చారు. ఈ సమస్యను పరిష్కరించడంలో గ్రామానికి చెందిన అమ్ము



కుమారస్వామి, ఇద్దరు కూతుళ్లు మధుప్రియ సింధూజలు ఈ పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్నారు. పాఠశాల ప్రాంగణంలో బురదమయాన్ని గమనించిన కుమారస్వామి, పాఠశాలలోని సమస్యను తీర్చడానికి ముందుకు వచ్చి తోటి విద్యార్థుల తల్లిదండ్రుల సూచన మేరకు ఉపాధ్యాయుల సహకారంతో తమ సొంత ఖర్చులతో మొరం పోయించి పాఠశాల ప్రాంగణాన్ని చదును చేయించారు. సుమారు పది వేల రూపాయలను వెచ్చించి ఈ కార్యక్రమం చేపట్టడం పట్ల కుమారస్వామిని మిగతా విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినందించారు. ఇలా మానవ సేవే మాధవ సేవ అనుకొని ప్రతి ఒక్కరు తోటి వారి పట్ల సేవ గుణాన్ని కలిగి ఉండాలని పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది కోరారు. అనంతరం కుమారస్వామిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల కన్వీనర్ గా కసరబోయిన విజయ్ యాదవ్

ఇనుగుర్తి ప్రభాతవార్త జూలై 4



మహబూబాబాద్ నియోజకవర్గ తెలంగాణ ఉద్యమకారుల కన్వీనర్ గా మండలంలోని చిన్ననాగారం గ్రామానికి చెందిన కసరబోయిన విజయ్ యాదవ్ శుక్రవారం ఎన్నికైనట్లు ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా వారు తన ఎన్నికకు కృషిచేసిన తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర అధ్యక్షులకు, జిల్లా అధ్యక్షులకు ఉద్యమకారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు

## అక్రమ అరెస్టులు సరికావు

దుగ్గొండి, జులై 4, ప్రభాతవార్త



పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం సరికాదని మాజీ సర్పంచ్ మోడెం విద్యాసాగర్ అన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి గుర్రం అజయ్‌లను శుక్రవారం దుగ్గొండి పోలీసులు అరెస్టు చేశారు. ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జునఖర్గే పర్యటనలో భాగంగా ముందస్తుగా పోలీసులు అరెస్టు చేశామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగుల సమస్యలపై ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు. నిరుద్యోగులకు ప్రతి నెల 3వేల రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పిన పాలకులు ఇవ్వలేదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో పాలకులు పూర్తిగా విఫలం అయ్యారన్నారు. అనంతరం వ్యక్తిగత పూచీమీద మోడెం విద్యాసాగర్, గుర్రం అజయ్‌లను విడుల చేశారు.

# దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

నెల్లికుదురు,జులై 4,ప్రభాతవార్త

జూలై 9న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి. సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం సిపిఎం పార్టీ మండల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పెరుమాండ్ల బాబుగౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిధిగా పాల్గొన్నా సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ గారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదల కోసం ప్రవేశపెట్టిన ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి దానిని పేదలకు దక్కకుండా చేస్తున్నారని అన్నారు రాష్ట్రంలో రైతులకు బోనస్ సబ్సిడీపై విత్తనాలు ఎరువులు ఇవ్వకుండా ప్రభుత్వ నిరక్ష ్య వైఖరి చేస్తుందని ఆయన దుయ్యబట్టారు జిల్లాలో



పోడు భూములు సాగు చేస్తున్న పేదలకు పట్టాలుఇవ్వాలని డిమాండ్ చేశారు జులై 9న కేంద్ర ప్రభుత్వ అవలంబిస్తున్న కార్పొరేట్ రైతు కార్మిక వ్యవసాయ కార్మిక విధానాలను నిరసిస్తూ జాతీయ కార్మిక సంఘాలు మరియు సంయుక్త కిసాన్ మోర్చా ఈ సమ్మెకు పిలుపునిచ్చాయి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిసిగుగా ప్రజా వ్యతిరేకమైన విధానాలను అవలంబిస్తున్నదని ప్రజలను మతం ము సుగ్గులో ముంచి ప్రజలపై అధిక భారాలు మోపుతున్నదని విమర్శించారు కార్మికుల అనేక సంస్థల పోరాటం సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాత్రి అనుకూలంగా నాలుగు లేబర్ కోడలను తీసుకొచ్చిందని వెంటనే లేబర్ కోడలు విరమించుకోవాలని లేనిచె ప్రభుత్వము ప్రజల ఆగ్రహానికి చెవి చూడాల్సి వస్తుందని హెచ్చరించారు నేడు యువత నష్టాల్లో ఉన్న వ్యవసాయం చేయడానికి ముందుకు రావడం లేదని అన్నారు వ్యవసాయ రంగంలో సంస్కరణలు పార్లమెంట్లు చేయాలని డిమాండ్ చేశారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ తిరిగి అప్పగింత

మహదేవపూర్, జూన్ 4, ప్రభాతవార్త



మహదే వపూర్ గ్రామానికి చెందిన పోత సమ్మయ్య తనకు చెందిన ఒప్పో కంపెనీ ఎ 18 మోడల్ మొబైల్ ఫోన్ ను జూన్ 22వ తేదీన పోగొట్టుకున్నాడు. ఇట్టి విషయమై మహదేవపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పోలీసు సిబ్బంది సీఈఐఆర్ పోర్టల్ ద్వారా అట్టి మొబైల్ ఫోను ను కేవలం పది రోజుల్లో గుర్తించి సేకరించారు. ఎస్సై కె.పవన్ కుమార్ మరియు హెడ్ కానిస్టేబుల్ పున్నం మొబైల్ ఫోన్ ను బాధితునికి అప్పగించారు. మొబైల్ ఫోన్ అప్పగించినందుకు ఎస్సై కె. పవన్ కుమార్ మరియు పోలీస్ సిబ్బందికి పోత సమ్మయ్య కృతజ్ఞతలు తెలిపారు.

# పైసలు రావట్లే పనులు కావట్లే

## ఆగిన ప్రభుత్వ భవన నిర్మాణాలు

*గూడూరు, జూలై 4, ప్రభాతవార్త*

మంజూరైన అభివృద్ధి పనులకు చెల్లింపులు సకాలంలో జరగకపోవడంతో వాటిని అర్ధాంతరంగా నిలిపివేస్తున్న పరిస్థితి నెలకొంటున్నది. నెలల తరబడిగా పనులు ముందుకు సాగడం లేదు. నిర్మాణాలు పూర్తయిన వరకు చెల్లింపుల కొరకు బిల్లులు సమర్పించినప్పటికీ అవి విడుదల కావడానికి సమయం పడుతుండడంతో అధికారులు కూడా నిర్మాణ భాధ్యులను ఒత్తిడి చేసే పరిస్థితి లేకుండా పోయింది. చేసిన వరకు తమకు డబ్బులొస్తే తప్ప మిగిలిన పనులు చేయలేమని చేతులెత్తేస్తున్న నిర్మాణ భాధ్యులు తమకు రావాల్సిన పైకం కోసం ఎదురు చూస్తున్నారు. కాంట్రాక్టు పని చేసుకుంటే నాలుగు డబ్బులు మిగులుతాయన్న ఆశతో రాజకీయ నాయకులపై ఒత్తిడి తెచ్చి పనులు తీసుకుంటున్న మధ్యతరగతి కుటుంబాల వ్యక్తులు తీరా వాటిని మొదలు పెట్టి, స్వంతంగా పెట్టుబడి పెట్టి వెంటనే బిల్లులు రాకపోవడంతో అర్ధాంతరంగా నిలిపివేస్తున్నారు. గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఎంఎన్ఆర్ఇజిఎస్ కింద గూడూరులో రూ. 20 లక్షల అంచనా వ్యయంతో గ్రామపంచాయతి భవన నిర్మాణం, లైన్‌తండాలో రూ.12 లక్షల అంచనా వ్యయంతో అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులు మంజూరయ్యాయి. వీటికి సంబంధించిన అన్ని డాక్యుమెంటేషన్ పనులు పూర్తయిన తర్వాత



ఆరు మాసాల క్రితం భవనాల నిర్మాణ పనులను ప్రారంభించారు. శ్లాబ్ లెవల్ వరకు వేగంగా ఈ పనులు పూర్తి కాగా ఆ తర్వాత పనులు నిలిపి వేసారు. చేసిన వరకు తమకు బిల్లులు రాకపోవడం వల్ల పనులు చేయలేకపోతున్నామని సంబంధిత నిర్మాణ భాధ్యులు చెప్పడం గమనార్హం! ఈ నిర్మాణాలు ఆగిపోయి రెండు మాసాల కావస్తుండగా ఇంజనీరింగ్ అధికారులు కూడా ఏమీ చేయలేక మౌనంగా ఉండిపోతున్నారు. ఇదిలా ఉండగా శ్లాబ్ లెవల్ వరకు పూర్తయిన భవనాల నిర్మాణాలకు సంబంధించి ఎంబి రికార్డులు చేసి చెల్లింపుల కొరకు ప్రభుత్వానికి సమర్పించామని, బిల్లులు విడుదల కావాల్సి ఉందని గూడూరు పిఆర్ డిఇ రాంబాబు తెలిపారు. మిగతా పనులు కూడా పూర్తి చేయాలని కోరుతూనే ఉన్నామని, బిల్లులు రాగానే పనులు చేపట్టడానికి నిర్మాణ భాధ్యులు సిద్దంగా ఉన్నట్లు చెప్పారని ఆయన తెలిపారు.




# గంగారం లో అత్యధికంగా మొక్కజొన్న సాగు

*గంగారం జులై 04 ప్రభాతవార్త*



గంగారం మండలంలో వ్యవసాయ శాఖ అధికారి వేణు యాదవ్ శుక్రవారం పలు పార్టిలైజర్ దుకాణాల పై ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి రిజిస్టర్,లో స్టాక్ నిలువలను తనిఖీ చేశారు ఈ సందర్భంగా,ఆయన మాట్లాడుతూ, గత సంవత్సరం పంట విస్తీర్ణం కంటే ఈ సంవత్సరం 18,000 ఎకరాలకు పైగా మొక్కజొన్న పంటను రైతులు సాగుచేస్తున్నారు. అని పత్తి,మిర్చి పంటలను ఈ సంవత్సరం గంగారం మండలంలోని లో సాగు చేయడం లేదు అనిరైతులు పూర్తిగా మొక్కజొన్న హైబ్రిడ్ వెరైటీస్ సాగుచేసుకుంటున్నారునకిలీ విత్తనాల కదలికలను సకాలంలో పోలీస్ డిపార్ట్మెంట్ వారి సహకారం తో పర్యవేక్షి ంచి నాణ్యమైన విత్తనాల గురించి రైతులకు అవగాహన కల్పించం ప్రతి గ్రామంలో నాణ్యమైన విత్తన ఉత్పత్తి యొక్క ప్రాముఖ్యతపై రైతులకు అవగాహన కల్పించడానికి తెలంగాణ ప్రభుత్వం కూడా ప్రతి గ్రామంలో నాణ్యమైన విత్తన కార్యక్రమాన్ని ప్రారంభించారు అన్నారు అనంతరం పోనుగొండ్లలో విత్తనలు సాగు చేసే భూమాలను సందర్శించి,రైతులు నానో యూరియా తో పాటు వ్యవసాయ అధికారులు సిఫార్సు చేసిన మోతాదు ఎరువుల వాడకం ద్వారా నేల ఆరోగ్య సంవృద్ధిగా ఉండి అధిక దిగుబడులు వస్తాయి అని వారికి సూచించారు,ఈ కార్యక్రమంలో, పోనుగొండ్ల విస్తరణ అధికారి,కిషోర్,ఒడిసిఎమ్ ఎస్ యజమాని, గుండగని శ్రీను,రైతులు,పెనుక సురేందర్ తదితరులు పాల్గొన్నారు

# మృతురాలి కుటుంబానికి పరామర్శ

*కేసముద్రం, జూలై 4, ప్రభాతవార్త*



మండలంలోని అర్పనపల్లి గ్రామానికి చెందిన కల్లు గీత కార్మికుడి భార్య యాకలక్ష్మి ఇటీవల బ్రెయిన్‌స్ట్రోక్‌తో మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను గోపా డివిజన్ అధ్యక్షుడు, సమ్మిగడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్యగౌడ్ శుక్రవారం పరామర్శించారు. ఆమె మృతి పట్ల నివాళులర్పించారు. అంత్యక్రియల అవసరాల కొరకు బియ్యం సాయంగా అందజేసారు. ఈ కార్యక్రమంలో ఉప్పలయ్య, సోమయ్య, రాజు, యాదమ్మ, మల్లేష్, జానీ, వెంకన్న, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# గూడూరులో పీర్ల పండుగ సందడి

*గూడూరు, జూలై 4, ప్రభాతవార్త*



మొహర్రం మాసారంభం నుండి ప్రారంభమైన పీర్ల వేడుకలు గూడూరులో సందడి చేస్తున్నాయి. తెల్లవారింది మొదలు డప్పు చప్పుళ్ల మోతలతో పీర్లను ఊరేగిస్తూ, వాటిని మోస్తున్న వారు మధ్యమధ్యలో పూనకాలతో ఊగిపోతూ చర్నకోలలను ఛెళ్లుఛెళ్లుమనిపిస్తున్నారు. రాత్రి వేళల్లో పీర్ల చావడి వద్ద ఏర్పాటు చేసిన గుండం చుట్టూ తిరుగుతు నృత్యాలతో సందడి చేస్తున్నారు. పిల్లలు పెద్దలు వెంట రాగా పీర్లను వీధుల్లో ఊరేగిస్తున్నారు. మొహర్రం మాసారంభం సందర్భంగా గత నెల 26 నుండే ఈ పీర్ల వేడుక శ్రీకారం చుట్టారు. పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలో ఉన్న పీరీల చావడి వద్ద ఈ వేడుకలను ప్రారంభించి అప్పటి నుండి రోజవారి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం కూడా గూడూరుతో పాటు పరిసర గ్రామాల్లో నిర్వాహకులు పీర్లను ఊరేగించారు. ఈనెల 5న పీర్లకు ఆనవాయితీ ఉన్నవారు ఇంటింటికి మట్కీలు సమర్పించనున్నారు. ఇక ఈనెల 6న చివరి రోజైన ఆదివారం ఉదయం చావడి వద్ద కర్బల నిర్వహించి ఆరోజు సాయంత్రం వరకు పీర్లను వీధివీధిన ఊరేగిస్తారని, అదేరాత్రి పట్టణ సమీపంలోని ములసమ్మబాడువా కాలువలో పీర్లను నిమజ్జనం చేస్తారని నిర్వాహకులలో ఒకరైన గార్లపాటి నర్సయ్య తెలిపారు. ఆ తెల్లవారి సోమవారం రోజు నజారత్ కార్యక్రమంలో పీర్ల వేడుకలకు ముగింపు పలకనున్నట్లు తెలిపారు.

# కురుమ సంఘం గ్రామకమిటీ ఎన్నిక

*గూడూరు, జూలై 4, ప్రభాతవార్త*

రాష్ట్ర కురుమ సంఘం పిలుపు మేరకు గూడూరు శివారు గొల్లగూడెం కురుమ సంఘం గ్రామకమిటీ ఎన్నికను శుక్రవారం నిర్వహించినట్లు ఆ సంఘం జిల్లా, మండల నాయకులు ప్రకటించారు. గ్రామకమిటీ అధ్యక్షుడిగా కోరె కుమారస్వామి, ప్రధాన కార్యదర్శిగా మంగ రాంమూర్తి, కోషాధికారిగా కుండె అశోక్, కార్యవర్గ సభ్యులుగా మండల మల్లేష్, మంగ బీరయ్య, కంచ మల్లేష్, కుండె ఐలయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యవర్గ ఎన్నిక కార్యక్రమంలో పలువురు సంఘ నాయకులు, కుల పెద్ద మనుషులు పాల్గొన్నారు.

# కాకతీయ యూనివర్సిటీ భూముల జోలికి రావొద్దు

*జులై 4, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం కాకతీయ యూనివర్సిటీ భూమిని కేటాయించడం అన్యాయం అని, కేయూ భూముల జోలికి రావొద్దని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు శరత్ చంద్ర అన్నారు. బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం నందు శుక్రవారం రోజున విద్యార్థి నాయకులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. అనంతరం శరత్ చంద్ర మాట్లాడుతూ... లేకుండానే ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం భూమిని కేటాయించినట్లు ప్రభుత్వం, స్థానిక నాయకులు ప్రకటించడం యూనివర్సిటీ అస్తిత్వాన్ని దెబ్బతీయటమే అని విమర్శించారు.ఎట్టి పరిస్థితుల్లోనూ ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం కేయూ భూములను ఇవ్వనీయబోమని విద్యార్థుల తరఫున ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని ఏ విశ్వవిద్యాలయ భూములను సైతం ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు కేటాయించలేదని, ఇక్కడ కేయూ భూములను ఇంటిగ్రేటెడ్ స్కూల్ కేటాయించడం ప్రభుత్వానికి తగదని అన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి తమ వ్యతిరేకం కాదని, కేవలం కేయూ భూములను కేటాయించడానికి వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణాన్ని కేయూ పక్కనే ఉన్న టీబీ ఆసుపత్రి ప్రాంతంలో నిర్మిస్తే బాగుంటుందని సూచించారు.కాకతీయ యూనివర్సిటీ అస్తిత్వాన్ని దెబ్బతీసే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తుందని, యూనివర్సిటీ భూమిని ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి కేటాయించడం దానిలో భాగమేనని బీఆర్ఎస్వీ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ గండ్రకోట రాకేష్ యాదవ్ ఆరోపించారు.కేయూ భూములను ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి కేటాయించడానికి తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేయూ వీసీ, పాలకమండ సభ్యులు ప్రభుత్వానికి వత్తాసు పాడుతున్నారని, యూనివర్సిటీ ఛాన్సలర్ అయిన గవర్నర్ గారు ఈ నెల 7 న కాకతీయ యూనివర్సిటీకి రానున్నారు... యూనివర్సిటీకి వారు వచ్చేముందు ఇంటిగ్రేటెడ్ స్కూల్ ల నిర్మాణానికి కేయూ భూములను కేటాయించిన ఉత్తర్వులను రద్దుచేసి రావాలని విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో కేయూ స్నాతకోత్సవాన్ని అడ్డుకుంటామని హెచ్చరించారు.కార్యక్రమంలో విద్యార్థి నాయకులు రాజగోపాల్, వీరస్వామి, ఆర్ కే నరేంద్ర, స్నేహిత్, తదితరులు పాల్గొన్నారు.

# పురుగుమందు తాగిన వ్యక్తి మృతి

*గూడూరు, జూలై 4, ప్రభాతవార్త*

ఇటీవల పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మండలంలోని మర్రిమిట్ట గ్రామానికి చెందిన ధనసరి సాగర్ (24) అనే యువకుడు గురువారం రాత్రి మృతి చెందినట్లు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తెలిపారు. గ్రామానికి చెందిన కొందరు తనపై దొంగతనం నెపం మోపి పెద్ద మనుషుల సమక్షంలో అవమానకరంగా మాట్లాడారని మనస్తాపానికి గురైన సాగర్ గత నెల 17న పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడని, వెంటనే అతనిని ఆసుపత్రికి తరలించగా ఆరోజు నుండి చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడని తెలిపారు. గ్రామానికి చెందిన వల్లెపు నాగరాజు, కొమ్ము్రాజుల చంద్రమౌళిలు తన భర్తపై దొంగతనం ఆరోపణ మోపి అవమానకరంగా మాట్లాడడం వల్లనే ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి భార్య ధనసరి అనూష ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

*గూడూరు, జూలై 4, ప్రభాతవార్త*

ఈనెల 9న దేశవ్యాప్తంగా నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెను గూడూరు మండలంలో కూడా విజయవంతం చేయాలని ఎంసిపిఐయు జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్ కోరారు. గూడూరులో శుక్రవారం జరిగిన సిపిఐఎంఎల్ ఎన్డీ, సిపిఐఎంఎల్ మాస్‌లైన్, ఎంసిపిఐయు పార్టీల సంయుక్త సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని, కనీస వేతనంగా నెలకు రూ.26 వేలు చెల్లించాలన్న ప్రధాన డిమాండ్లతో పాటు మరికొన్ని డిమాండ్లతో కార్మిక సంఘాలు ఇచ్చిన సమ్మె పిలుపుకు కమ్యూనిస్టు వామపక్ష పార్టీలు సంపూర్ణ మద్దతు ప్రకటించాయన్నారు. ఈ సమ్మెలో మండలానికి చెందిన అన్ని వర్గాల ప్రజలు, కార్మికులు పాల్గొనలాని కోరారు. సమావేశానికి ముందు పాషమైలారం సిగాచి పరిశ్రమలో జరిగిన అగ్ని ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల ఆత్మశాంతి కొరకు మౌనం పాటించారు. ఈ సమావేశంలో ఆయా పార్టీల నాయకులు ఈసం రామయ్య, గుండగాని సత్తయ్య, కటకం బుచ్చిరామయ్య, ఎర్రబెల్లి రాజు, పెదకాసు కొమురమల్లు, వీరెల్లి కొమురయ్య పాల్గొన్నారు.

# డ్రంకెన్‌డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తికి జరిమానా

*గూడూరు, జూలై 4, ప్రభాతవార్త*

గూడూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో వాహనల తనిఖీ సందర్భంగా డ్రంకెన్‌డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తికి కోర్టు జరిమానా విధించినట్టు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని రాళ్లవాగు దస్రుతండాకు చెందిన బానోతు సుమన్ అనే వ్యక్తి మద్యం సేవించి కారు నడుపుతూ వాహనాల తనిఖీలో పట్టుబడగా అతనిపై కేసు నమోదు చేసి శుక్రవారం కోర్టులో హాజరు పరచడం జరిగిందని, కేసు విచారించిన జడ్జి అతనికి రూ.10 వేలు జరిమానా విధించారని తెలిపారు. ఎవరు కూడా మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ తెలిపారు.

# ప్రతీ నీటిబొట్టును కాపాడుకుందాం

**- భూగర్భ జలాలను పెంపొందించాలి**

**- ఇంకుడుగుంత ఆవశ్యకతను తెలియచేయాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

నీటిని వృధాగా పోనివ్వకుండా.. ప్రతీ నీటి బొట్టును కాపాడుకుంటే భవిష్యత్తులో తాగు, సాగు కొరత ఉండదని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. జడ్పీ సీఈఓ, ఆర్డిఓ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా మెడికల్ హెల్త్, ఆఫీసర్, డిఆర్‌డిఓ మునిసిపల్ కమీషనర్లు, డిపిఓ, మండల స్పెషల్ అధికారులు, జిల్లా మత్స్యశాఖ అధికారి జిల్లా వ్యవసాయ అధికారి, జిఎమ్ ఇండస్ట్రీస్, పీడీ మెప్మా, డి.ఎచ్ఎస్ఓ, డిఎమ్‌సిఎస్, డీసీఎస్ఓ,డిప్యూటీ. సీఈఓ, డిఎల్‌పిఓ, పంచాయతీరాజ్ విద్యుత్ వివిధ సంక్షేమ జిల్లా అధికారులు,ఎంపీడీఓ, ఎంఈఓ, సిహెచ్‌సీ సూపరింటెండెంట్‌లు, డాక్టర్స్, సీడీపీఓ, ఎంపీవో, డీపీఎం లతో కలెక్టర్ సమీక్షించారు. మన జిల్లా మననీరులో భాగంగా తక్కువ ఖర్చుతో ఇంకుడు గుంతల నిర్మాణం ప్రగతిపై శుక్రవారం సాయంత్రం క్యాంప్ కార్యాలయం నుండి గూగుల్ మీట్ ద్వారా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా రివ్యూ



చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు మండలాల వారీగా జరిగిన ఇంకుడు గుంత నిర్మాణం ప్రగతి వివరాలను అడిగి తెలుసుకున్నారు.ప్రతి గ్రామ, మండల జిల్లా కార్యాలయంలో తప్పనిసరిగా ఇంకుడు గుంత నిర్మాణం పూర్తి కావాలన్నారు.తాగు,సాగు నీరుకు ఇబ్బంది కలగకుండా ఉండాలంటే భూగర్భ జలాలను సంరక్షించుకోవడం తప్పనిసరి అన్నారు.వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో వర్షపు నీరు వృధాగా పోకుండా... ప్రతి ఇంటిలో ఇంకుడు గుంత నిర్మాణం ఉండే విధంగా చూడాలని స్వచ్ఛందంగా ప్రజలు ముందుకు రావాలని,తక్కువ ఖర్చుతో ఇంకుడు గుంత నిర్మాణ తీరు పైన వారికి అధికారులు అవగాహన కల్పించాలన్నారు ప్రతి రోజు సాధించిన ప్రగతిని సోక్ పిట్ ఫోటో లను గూగుల్ షీట్ లో అప్ లోడ్ చేయాలన్నారు.శాఖల వారీగా లక్ష్యాలను నిర్ధేశిస్తూ సాధ్యమైనన్ని సోక్ పిట్ నిర్మాణాలు చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు పాఠశాలలో శ్రమదానం చేపడుతూ సోక్‌పిట్ నిర్మాణాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఇండ్ల స్థలాలలో, ఖాళీ ప్రదేశాలలో నీరు నిల్వ ఉండకుండా సోకు పిట్ల నిర్మాణాలకు చర్యలు తీసుకోవాలన్నారు.వాటర్ హెడ్ ట్యాంక్‌ల వద్ద తప్పనిసరిగా నిర్మాణాలు ఉండాలన్నారు.సోక్ పిట్ల ఆవశ్యకతను ప్లెక్సీల రూపంలో ప్రదర్శింప చేయాలన్నారు.వన మహోత్సవం పై గ్రామాలలో ర్యాలీలు నిర్వహించాలన్నారు. మొక్క లేని ఇల్లు ఉండరాదని తెలియజేశారు .మొక్కలను విరివిగా నాటించాలని తెలియజెప్పారు.ప్రతిరోజు పూర్తయిన సోకు పెట్ నిర్మాణాలను గూగుల్ షీట్లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## కరెంటుతీగలకు కర్రలేపుతాం..!

**- ప్రమాదకర స్థితిలో విద్యుత్ తీగలు**

**- భయంగుప్పిట్లో రైతన్నలు**

*నర్మెట, జూలై 4 ప్రభాతవార్త :*



నర్మెట మండలంలోని మాన్‌సింగ్ తండా రామచంద్రతండా శివారులో ట్రాన్స్‌ఫార్మర్‌కు వెళ్లే విద్యుత్‌తీగలు కర్రలకు భిగించడంతో ప్రమాదకరస్థితిలో ఉండడంతో రైతులు తమ వ్యవసాయ బావులకు వెళ్లాలంటే భయం భయంగా వెళ్లుతున్నారు. కర్రలకు వేలాడుతున్న విద్యుత్ తీగలు కాస్త గాలి వచ్చినా కర్రలు పడిపోయేలా ఉన్నాయి. విద్యుత్ తీగలకు మనుషుల చేతులకు తాకే విధంగా వేలాడుతూ భయాన్ని కొలుపుతున్నాయి. ఈ విషయమై అధికారులకు ఎన్నిమార్లు విన్నవించినా ఫలితాలు లేకుండా పోతుందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పొలాల మధ్య నుండి విద్యుత్‌పోల్స్‌కు బదులుగా కర్రలు నాటి వాటిపై ఎల్‌టీ తీగలు లాగడంతో ఈ వర్షాకాలంలో ఏ క్షణం ఏం జరుగుతుందోనని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తక్షణమే స్పందించి మిడిల్ పోల్స్‌వేసి తమను ఆదుకోవాలన్నారు. కాగా, వైర్లు కర్రలపై వేలాడడంతో ట్రాన్స్ఫార్మర్ సైతం పదేపదే కాలిపోవడం జరుగుతుందని, అధికారులు తక్షణం పట్టించుకోవాలని వారు కోరుతున్నారు. ప్రాణాలు పోతేగానీ సంబంధిత విద్యుత్ అధికారులు పట్టించుకోరా అని కొంతమంది రైతులు ప్రశ్నిస్తున్నారు. నాలుగు స్థానాల్లో కర్రలకు వైర్లు లాగడం ఇబ్బందికరంగా ఉందని తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి కర్రల స్థానాల్లో విద్యుత్‌పోల్స్ వేయాలని రైతులు కోరుచున్నారు.

## మహనీయుల జీవితం అందరికి ఆదర్శం

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

*మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:*



మహనీయుల జీవితం అందరికి ఆదర్శప్రాయమని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. శుక్రవారం జిల్లా సమీకృత భవనం కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి, కొణిజెటి రోశయ్యల జయంతి కార్యక్రమాలకు జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పొతో కలసి పాల్గొని వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటంలో నెలరాలిన తొలి అమరుడన్నారు. ఆయన చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం అన్నారు. కొణిజెటి రోశయ్య అనేక శాఖల్లో మంత్రిగా పనిచేశారని, ముఖ్యమంత్రిగా కూడా విదులు నిర్వహించారని, తమిళనాడు గవర్నర్‌గా కూడా పనిచేశారని తెలిపారు. మహనీయులను ఒక కులానికో, వర్గానికో పరిమితం చేయకుండా ఆయన ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయాశాఖల అధికారులు నర్సింహరావు, వెంకటేశ్వర్లు, మధుసూదనరాజు, మరియన్న, కిరణ్‌కుమార్, సురేష్, శ్రీనివాస్, పవన్‌కుమార్, మదన్‌గోపాల్, వినోద్, సిబ్బంది పాల్గొన్నారు.

## గణితశాస్త్ర విభాగంలో హారికకు డాక్టరేట్

*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 4 ప్రభాతవార్త :*



కాకతీయ విశ్వవిద్యాలయ గణితశాస్త్ర విభాగ పరిశోధకురాలు బోల్లెడ్ల హారికకు విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ బోల్లెడ్ల హారిక " ఇన్వెస్టిగేషన్ ఆఫ్ స్టడీ స్టేట్ ప్రాబబిలిటీ విక్టర్ ఆఫ్ పాజిటీవ్ డిఫినైట్ రెగ్యులరైజ్డ్ లైనర్‌సిస్టమ్స్ ఆఫ్ స్టాటిస్టిక్ మ్యాట్రిక్స్" అనే అంశం పై విభాగ సహా ఆచార్యులు డాక్టర్ ఎల్.పి. రాజ్ కుమార్ పర్యవేక్షణలో పూర్తి చేశారు. కొత్తగూడెం వాస్తవ్యులు అయిన డాక్టర్ బోల్లెడ్ల హారిక ప్రస్తుతం, వరంగల్ (వెస్ట్)లోని టీఎస్‌డబ్ల్యుఆర్‌డీసీ కాలేజీలో గణిత విభాగ అధిపతిగా ఉన్నారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ బోల్లెడ్ల హారికను అభినందించారు.

## భూభారతి దరఖాస్తుల పట్ల ఫోకస్ చేయాలి

**షెడ్యూల్ సిద్ధం చేసి దరఖాస్తుదారులకు నోటీసులు జారీ చేయాలి**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులు పరిష్కరానికి తహశీల్దార్లు మరింత ఫోకస్ చేయాలని, షెడ్యూల్ సిద్ధం చేసి నోటీసులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తహసీల్దార్లను ఆదేశించారు.శుక్రవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో భూ భారతి రెవెన్యూ సదస్సుల దరఖాస్తులు పరిష్కారానికి తీసుకున్న చర్యలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిపై రెవెన్యూ, గృహ నిర్మాణ, పంచాయతీ రాజ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్లతో



మండలాల వారీగా భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల వివరాలు, నోటీసులు జారీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుల పరిష్కారానికి తగిన షెడ్యూల్ సిద్ధం చేసి, దరఖాస్తుదారులకు నోటీసులు జారీ చేయాలని, నోటీసుల్లో సూచించిన తేదీన విచారణ పూర్తి చేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో 48,651 దరఖాస్తులు వచ్చాయని, కానీ ఇప్పటి వరకు 1600 నోటీసులు జారీ చేశారని వేగం పెంచాలని కలెక్టర్ వెల్లడించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆగస్టు 15వ తేది వరకు భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన అన్ని దరఖాస్తులు పరిష్కరించాల్సి ఉన్నందున అంతకుముందే దరఖాస్తుల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. దరఖాస్తులు పరిష్కారంలో పురోగతి చాలా తక్కువగా ఉందని వేగం పెంచాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం గురించి ప్రస్తావిస్తూ ఇండ్ల నిర్మాణానికి మహిళా స్వయం సహాయక సంఘాలకు రుణాలు మంజూరు చేయాలని డిఆర్డీఓకు సూచించారు. ఇళ్ళు నిర్మాణానికి ఇసుక కొరత లేదని దశల వారిగా నిర్మాణ ప్రగతిపై నిధులు జమ జరుగుతుందని జాప్యం చేయక నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. జిల్లాలో మొత్తం 4779 ఇండ్లు మంజూరు అయ్యాయని 1558 ఇండ్లు గ్రౌండింగ్ అయ్యాయని, 2794 ఇళ్లు మంజూరు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. మంజూరు ఉత్తర్వులు జారీ చేసిన ఇండ్లు నిర్మాణం చేపట్టాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి , కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీఓ రవి, డిపిఓ వీరభద్రయ్య, డిఆర్డీఓ బాలకృష్ణ, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపిడీఓలు తదితరులు పాల్గొన్నారు.

## టీబి నివారణకై విస్తృత ప్రచారం కల్పించాలి

**-జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్‌టొప్పొ**

*మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:*

టీబి నివారణకై క్షేత్రస్థాయిలో ప్రజలకు విస్తృత ప్రచారం కల్పించాలని మహబూబాబాద్ జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్‌టొప్పొ అన్నారు. శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా మండలాల అధికారులతో మాట్లాడుతూ వైద్య ఆరోగ్య, స్త్రీ శిశు సంక్షేమ, విద్య, సంబందిత విభాగాల సమన్వయంతో పనిచేసి క్షయవ్యాధి నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. క్షయవ్యాధిని 2030వరకు నివారించాలనే ఉద్దేశ్యంతో దేశవ్యాప్తంగా



ఇంటెన్సిఫైడ్ టీవీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఉన్న మొత్తం వనరబుల్ పాపులేషన్ 1,66,205మంది స్క్రీనింగ్ చేసి పది రకాల టీబి లక్షణాలు అయిన దగ్గు, జ్వరం, చాతిలో నొప్పి, నీరసం, తెమడలో రక్తంపడడం, రాత్రిపూట చెమటలు, బరువుతగ్గడం తదితర లక్షణాల వారికి తెమడ పరీక్షలు నిర్వహించి వ్యాది నిర్ధారణ జరిగితే చికిత్స అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఉన్న 171ఆయుస్మాన్ ఆరోగ్యమందిర్‌ల ద్వారా రెండు టీంలుగా విభజించి తెమడ పరీక్షలను తీవ్రతరం చేయడం జరుగుతుందన్నారు. లక్షణాలు ఉన్న వారిని 102వాహనం ద్వారా క్యాంపు నుండి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించి పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్, ఇతర స్వచ్ఛంద సంస్థల సహాకారం ద్వారా జిల్లా యంత్రాంగం కలసి పనిచేసి టీబి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ సమావేశంలో డియంఅండ్‌హెచ్‌వో రవిరాథోడ్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, డాక్టర్ వెంకట్రాములు, ప్రమీలరావు, సుధీర్, డిఈవో రవీందర్‌రెడ్డి, ఇంచార్జ్ వెల్ఫేర్ అధికారిణి శిరీష తదితరులు పాల్గొన్నారు.

## ఖర్గే సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు.

శాయంపేట, జులై 4, (ప్రభాతవార్త)



)రాష్ట్రంలో క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం కోసం హైదరాబాద్ లో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ సభకు మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ముఖ్య నాయకులు తరలి వెళ్లారు. ఈ మేరకు బుచ్చిరెడ్డి పార్టీ జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. ఈ సభలో ముఖ్య అతిథిగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పాల్గొని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలను తీసుకెళ్లి, గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడం కోసం వారికి దిశా నిర్దేశం చేయనున్నారని బుచ్చిరెడ్డి తెలిపారు. సభకు తరలిన వారిలో చిదం రవి, వైనాల కుమారస్వామి, నిమ్మల రమేష్, హింగే భాస్కర్, శానం కుమారస్వామి, లడే రాజ్ కుమార్, మిట్టపల్లి సతీష్, మారపల్లి వరదరాజు, మసికే కుమార్, మామిడిపల్లి సాంబయ్య, మాడిశెట్టి చిరంజీవి, అరికిల్ల సుధాకర్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## డ్రంకెన్ డ్రైవ్ కేసులో జైలు శిక్షతో పాటు జరిమాన

శాయంపేట, జులై 4, (ప్రభాతవార్త)

శాయంపేట మండలం హుస్సేన్ పల్లి గ్రామానికి చెందిన కొలె మధుకర్ గత నెల 29 న డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో దొరికగా, శుక్రవారం శాయంపేట కోర్టు కానిస్టేబుల్ రతీష్, అట్టి వ్యక్తి ని పరకాల సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కొప్పుల శంకర్ ముందు హాజరు పరచగా కొలె మధుకర్ కు ఒకరోజు జైలు శిక్షతో పాటు వెయ్యి జరిమాన విధించారు. అదేవిధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో దొరికినలుగురు వ్యక్తులకు గాను 3100 రూపాయలు జరిమాన విధించారు.

## అవార్డును సొంతం చేసుకున్న సిఐ పి.రంజిత్ రావు

.శాయంపేట, జులై 4, (ప్రభాతవార్త)




వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో జరిగిన డ్యూటీ మీట్ శిక్షణలో భాగంగా ప్రతిభను కనబరిచిన పోలీస్ అధికారులకు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ చేతుల మీదుగా అవార్డులను అందజేశారు. ఈ మేరకు శుక్రవారం శాయంపేట సిఐ పి రంజిత్ రావు కమిషనర్ చేతుల మీదుగా అవార్డులను సొంతం చేసుకున్నారు. దీంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ శభాష్ శాయంపేట పోలీసులు అంటూ ప్రజలకు సేవలు అందించడంలో పోలీసుల పాత్ర కీలకమైనదని ఆనందం వ్యక్తం చేశారు.

## అధ్యక్షులు రామచంద్ర రావు కలిసిన నాయకులు

రామన్నపేట, జూలై 4 (ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన రామచంద్రరావును శుక్రవారం స్థానిక బిజెపి సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ కన్నెగంటి వెంకటేశ్వర చారి ఆధ్వర్యంలో పార్టీ నాయకుల బృందం కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర చారి మాట్లాడుతూ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలని నూతన రాష్ట్ర పార్టీ రథసారథి రామచంద్రరావు సూచించినట్లు వారు తెలిపారు. ఆయన వెంట బిజెపి సీనియర్ నాయకులు కట్కూరి బిక్షపతి, కొమ్ము యాదయ్య, నకిరేకంటి సుదర్శన్ ,కూనూరు సుధాకర్, గుండాల అంజయ్య, రాజన్న గారి రమేష్, దోగిపర్తి భాస్కర్, కడారి వెంకటేష్ యాదవ్, గుంటోజు కృష్ణమాచారి ,తాటిపాముల లింగస్వామి, ఏలూరు రవి ,సుర్వి హరిబాబు యాదవ్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## పెద్దమ్మ తల్లి గ్రామ ప్రజలను సల్లగా చూడు

శాయంపేట, జులై 4, (ప్రభాతవార్త)

గ్రామ ప్రజలను సల్లగా చూడాలని మత్స్య పారిశ్రామిక సంఘం మండల కార్యదర్శి " మోరే నరేష్ " పెద్దమ్మ తల్లిని వేడుకున్నారు. మండలంలోని ప్రగతిసింగారం గ్రామంలో శుక్రవారం ముదిరాజ్ కులస్తులు ఆరాధ్య దైవంగా భావించే పెద్దమ్మ తల్లి బోనాల పండుగను శుక్రవారం ముదిరాజ్ కులస్తుల పెద్దమనిషి మోరే సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామంలోని మహిళలు, బోనాలు ఎత్తుకుని డప్పు సప్పుళ్లతో అంగరంగ వైభవంగా అమ్మవారికి నైవేద్యం ను సమర్పించారు. ఈ కార్యక్రమంలో బోయిని శ్రీను. బోయిన వేణు బోయిని రవి, లోకలబోయిన కుమార్, కూరాకుల రమేష్. పల్లవైన నాగరాజు, బల్ల పాణీ, లోకలబోయిన



రాజు. మాజీ మత్స్యశాఖ డైరెక్టర్ మోరె రమేష్. లోకలబోయిన సారంగపాణి, రాము, అశోక్ , కూరాకుల రవి, బోయిని రాజు, అక్షయ్, అనిల్, శ్రీనివాస్. కూరాకుల సందీప్ పాల్గొన్నారు.

## ఘనంగా దొడ్డి కొమురయ్య 79 వ వర్ధంతి వేడుకలు

"జూలై 4, ప్రభాతవార్త, సుబేదారి

:తెలంగాణ రైతాంగ పోరాట వీరుడు, సాయుధ పోరాట ధీరుడు , దొరల గడీలను కూల్చిన ధీశాలి ,తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 79 వ వర్ధంతి సందర్భంగా హనుమకొండ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశపు మందిరం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా నివాళులర్పించిన జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డి డిఆర్ఓ వైవి గణేష్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మణ్ మరియు దొడ్డి కొమరయ్య వారసులు. అనంతరం సుబేదారి రెడ్ క్రాస్ లో దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా 21వ సారి రక్తదానం చేసిన దేశం కోసం ప్రకాష్, యువత దొడ్డి కొమురయ్య ఆశయాలను స్ఫూర్తి ని పోరాటం పట్టమను ముందుకు తీసుకపోవాలని కోరారు. రక్తదానం వలన ముగ్గురికి ప్రాణదానం చేసిన వాళ్ళం అవుతాము. అమ్మ జన్మనిస్తుంది, రక్తదాత పునర్జన్మ ని ఇస్తాడు. యువత అపోహలు వీడి రక్తదానం చేయాలి. దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో రక్తదానం చేశాను .దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని కాజీపేట వడ్డేపల్లి ట్యాంక్ బండ్ మరియు వరంగల్ భద్రకాళి ట్యాంక్ బండ్ పై నెలకొల్పాలని దేశం కోసం ప్రకాష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 49వ డివిజన్ కార్పొరేటర్ ఈ.మానస, బి. శ్యామ్, పి.రమేష్. ఎం. నరసింహులు , జి.శివ, కె. చంద్రమోళి, కె. రాజు, సిహెచ్. రాములు తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్యను ఆదర్శంగా తీసుకోవాలి

బీబీనగర్, జులై 4 ప్రభాతవార్త:

తెలంగాణ రైతాంగ ఆయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్యను ఆదర్శంగా తీసుకోవాలని భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. దొడ్డి కొమరయ్య వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. . ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, మాజీ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు బొక్క జైపాల్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గాదె నరేందర్ రెడ్డి, భువనగిరి మార్కెటింగ్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఆల్వ మోహన్ రెడ్డి, మాజీ డైరెక్టర్ చీర ఐలయ్య, మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు మంచాల రవికుమార్, నాయకులు, పిట్టల అశోక్, సోం రమేష్ కురుమ, గూదె శ్రీశైలం, కడెం సాయిలు, సోమారం శంకర్, గుంటుపల్లి లక్ష్మీనారాయణ, జక్కి నగేష్, మంచాల



అనిల్, రాజ మల్లేష్, ఎండి మున్న, శివకుమార్, సత్యనారాయణ గౌడ్, రాజేశ్వర్, సోమ గోపాల్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు మండలంలోని నెమరగొముల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త చాకలి బాలరాజు మరణించాక వారి కుటుంబాన్ని పరామర్శించి, పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అందజేశారు.

## హైకోర్టు జడ్జిగా కొండమడుగు వాసి

బీబీనగర్, జూలై 4 ప్రభాతవార్త:

తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామ పంచాయతీ పరిధిలోని చక్రాఖానిగూడెనికి చెందిన వాకిటి రామకృష్ణారెడ్డి పేరును సిఫార్సు చేశారు ఈ మేరకు సుప్రీంకోర్టు నుంచి గురువారం ఉత్తర్వులు వెలువడ్డాయి. వాకిటి రామకృష్ణారెడ్డి 1970 సెప్టెంబర్ 14న జన్మించారు. అతని తల్లిదండ్రులు వాకిటి జయలక్ష్మి, బాల్ రెడ్డి లు వారిది వ్యవసాయ కుటుంబం. తల్లి జయలక్ష్మి గృహిణి కాగా తండ్రి రాజకీయ నేపథ్యం కలిగిన వ్యక్తి. సర్పంచిగా పలుమార్లు, జెడ్పిటిసిగా ఒక మార్ పని చేశారు. రామకృష్ణారెడ్డికి ఒక అక్క శ్యామల, అన్న వాకిటి కొండా వెంకట్ రామ్ రెడ్డి లు ఉన్నారు. రామకృష్ణారెడ్డి భార్య ప్రణతి, ఇద్దరు కూతుర్లు ఐశ్వర్య, అమూల్య లు ఉన్నారు. ప్రస్తుతం నార్సింగి మంచిరేవుల లో నివాసం ఉంటున్నారు. కొండమడుగులో ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుకొని, బీబీనగర్ ఉన్నత పాఠశాల లో 10వ తరగతి వరకు చదివారు. భాగ్యనగర్ జూనియర్ కళాశాలలో పూర్తిచేసుకుని నిజాం కళాశాలలో డిగ్రీ, మాస్టర్ డిగ్రీ పూర్తి చేసుకొని ఎల్.ఎల్.బి పూర్తి చేసుకుని1998 లో న్యాయవాదిగా ఎన్ రోల్ అయ్యారు. ఏ. అనంతసేన్ రెడ్డి వద్ద జూనియర్ గా పనిచేశారు. 2005 నుంచి స్వతంత్ర ప్రాక్టీస్ ప్రారంభించారు. రంగారెడ్డి, సికింద్రాబాద్ సిటీ సివిల్ కోర్టు తో పాటు తెలంగాణ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో వాదనలు వినిపించారు. రాజ్యాంగ, సివిల్, క్రిమినల్, రెవెన్యూ, ట్యాక్స్, ఫ్యామిలీ, కంపెనీ కేసుల్లో సమర్థులు. ఇప్పటివరకు 1000 పిటిషన్లకు పైగా దాఖలు చేశారు. 201617 లో తొలి తెలంగాణ హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈడీ స్టాండింగ్ కౌన్సిల్ గా విధులు నిర్వహిస్తున్నారు. న్యాయవాదుల కోటా నుండి రామకృష్ణారెడ్డికి అవకాశం కలగడం పట్ల న్యాయవాదులతో పాటు కుటుంబ సభ్యులు, గ్రామానికి చెందిన పలువురు హర్షం వ్యక్తం చేశారు. రామకృష్ణారెడ్డి హైకోర్టు జడ్జిగా ప్రకటించడంతో సొంత గ్రామం కొండమడుగు లో సంబరాలు సంబరాలు అంటాయి. తమ గ్రామానికి చెందిన వాకిటి రామకృష్ణారెడ్డి ఉన్నత స్థాయికి ఎదగడం పట్ల అభినందనలు తెలిపారు.

## ప్రైవేటు నుండి ప్రభుత్వ బడికి మెరుగైన అడ్మిషన్లు వచ్చాయి

రామన్నపేట, జూలై 4 ప్రభాతవార్త

మండలంలో నిర్వహించిన ముందస్తు బడిబాట అలాగే జూన్ లో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట వలన కొంతమేర సత ఫలితాలి తాలొచ్చా యని మండల విద్యాధికారి గవ్వజ్యోతి స్పష్టం చేశారు. శుక్రవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తల్లిదండ్రులలో ప్రభుత్వ బడులపై నమ్మకం పెరగడం సంత ోషదాయకమని, ప్రైవేటు బడుల నుండి ప్రభుత్వ బడులకు అడ్మిషన్లు మెరుగయ్యాయని, రామన్నపేట మండలం లోని ప్రభుత్వ బడులకు ఈ సారి 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రైవేటు పాఠశాలల నుండి 249 అడ్మిషన్లు, ప్రభుత్వ పాఠశాలల నుండి 420 అడ్మిషన్లు, మొత్తంగా 669 అడ్మిషన్లు వచ్చాయని మండల విద్యాధికారి జ్యోతి తెలిపారు. వీటిలో ముఖ్యంగా మునిపంపుల కాంప్లెక్స్ పరిధిలోని ఇస్కిళ్ళ ప్రాథమికోన్నత పాఠశాలకు ప్రైవేటు మరియూ ప్రభుత్వ అడ్మిషన్లు కలిపి 125 అడ్మిషన్లు వచ్చాయని, కక్కిరేణి ప్రాథమిక పాఠశాల కు 44 అడ్మిషన్లు, మునిపంపుల ఉన్నత పాఠశాలకు 31 అడ్మిషన్లు, ఇంద్రపాలనగరం కాంప్లెక్స్ పరిధిలోని ఇంద్రపాలనగరం ఉన్నత పాఠశాలకు 39 అడ్మిషన్లు, వెల్లంకి ఉన్నత పాఠశాలకు 34 అడ్మిషన్లు, వెల్లంకి ప్రాథమిక పాఠశాలకు 37 అడ్మిషన్లు, రామన్నపేట కాంప్లెక్స్ పరిధిలోని రామన్నపేట హరిజనవాడ ప్రాథమికోన్నత పాఠశాలకు 37 అడ్మిషన్లు, గవర్న మెంట్ ఉన్నత పాఠశాలకు 26 అడ్మిషన్లు, రామన్నపేట బాలికల ఉన్నత పాఠశాలకు 24 అడ్మిషన్లు, కొమ్మాయిగూడెం ఉన్నత పాఠశాలకు 18 అడ్మిషన్లు, సిరిపురం ప్రాథమిక పాఠశాలకు 17 అడ్మిషన్లు వచ్చాయని, ఇంకా అడ్మిషన్ల సంఖ్య పెరిగేలా మండలంలోని ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని జ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ బడులలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని, ఉచిత పుస్తకాలు, ఉచిత యూనిఫాం, జరగాలంటే ప్రభుత్వ బడులలోనే తమ పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులకు ఆమె విజ్ఞప్తి చేశారు.